


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కాళోజీ నారాయణరావు రాసిన "నా గొడవ" పుస్తకాన్ని బహుకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
–హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :

సంపుటి : 23 | సంచిక : 113 | ది.7-7-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ముగిసిన ముఖ్యమంత్రుల సమావేశం... సమస్యల పరిష్కారం కోసం కీలక నిర్ణయం

- సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు వేయాలని నిర్ణయం
- అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ వేయాలని నిర్ణయం
- 1.45 గంటల పాటు సాగిన ముఖ్యమంత్రుల సమావేశం





**హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలతో పాటు ఇరు రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రులు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. సమావేశం 1.45 నిమిషాల పాటు సాగింది. ముఖ్యమంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన మంత్రులతో ఒక కమిటీని, అధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ సాగింది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని నిర్ణయించారు.

# గ్రామీణ నిరుద్యోగులపై దృష్టి పెట్టండి

- వారం రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తాం
- ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం సంతృప్త స్థాయిలో చేపట్టాలి
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్ బడ్జెట్ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. శనివారం ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందని వివరించారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాదిమంది బీటెక్ పూర్తి చేసి, స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని, ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారని వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను హైదరాబాద్ కి పరిమితం చేయకుండా, మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాదులోని సాఫ్ట్ వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై పెట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షల కోచింగ్ కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పించనున్నట్టు వివరించారు. నాలుగు నెలల్లోనే ఈ నాలెడ్ సెంటర్ల నిర్మాణాలు సైతం పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూ డికతీత పనులు చేపట్టారు, రైతులు ఉచితంగా ఆ పూడిక మట్టిని పొలాలకు తరలించుకున్నారు, అయినా అవి పక్కకు పెట్టి గత పది ఏళ్లలో మిషన్ భగీరథ పేరిట 25 వేల కోట్లు ఖర్చు చేయడంపై అధికారులను ఆరా తీశారు. ఉపాధి హామీలోని పూడికతీత పనులను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను సంతృప్త స్థాయిలో పూర్తి చేసేందుకు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకొని పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. వాటిని పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. కేంద్ర బడ్జెట్ చూసి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు నిధులు మలుచుకునే ప్రయత్నం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యం చెప్పారు. ఈసారి ఆ పొరపాటు జరగవద్దని తెలిపారు. స్వీపర్ల వేతనాలు పెండింగ్ లో ఉంటే వాటికి సంబంధించిన వివరాలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఆ నివేదికను అందరు ఎమ్మెల్యే లకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పు చెల్లిస్తామని 30 వేల కోట్లు రుణం తీసుకొచ్చారు . కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని డిప్యూటీ సీఎం అన్నారు. కార్పొరేషన్ విఫలం కావడం మూలంగా ప్రభుత్వమే ఆ అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారు అనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు. 60 శాతం మంది మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారని అధికారులు తెలిపారు. 30 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోకపోతే అర్థం లేదని డిప్యూటీ సీఎం అన్నారు.

# వైభవంగా ఆషాఢ బోనాల ఉత్సవాలు: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ యేడాది ఆషాఢ బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సంవత్సరం "తెలంగాణ బోనాల దశాబ్ది ఉత్సవాలు" పేరుతో బోనాల జాతరను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. బోనాల జాతర నిర్వహణకు గాను అడగగానే రూ. 20 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో ఆషాఢ బోనాల ఉత్సవాలను నిర్వహించే అమ్మవారి దేవాలయాల కమిటీలకు బోనాల నిర్వహణా ఖర్చుల నిమిత్తం ఈ రోజు బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పలు ఆలయ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోనాల జాతర పోస్టర్ ను, తేదీల వారీగా ఆయా దేవాలయాల్లో నిర్వహించే బోనాల జాతర వివరాలను తెలిపే బోనాల జాతర క్యాలెండర్ ను, వీడియో సాంగ్ ను, బోనాల చరిత్ర, సంస్కృతి, పరిణామక్రమం, క్రతువులను తెలుపుతూ సాంస్కృత శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ బోనాల పై రాసిన 'బోనాలు' పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డిగారు ముఖ్యమంత్రి హోదాలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ బోనాల జాతరలో పాల్గొంటారని మంత్రి సురేఖ ప్రకటించారు. మంత్రులు ఆయా దేవాలయాల్లో బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుని భద్రంగా ఇండ్లకు చేరేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సాగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఆయా దేవాలయాల పరిధిలో అమ్మవార్ల మహిమలు, దేవాలయ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ఎల్ఈడి తెరల పై ప్రదర్శనలు, ప్రజలకు



కనులవిందు కలిగించేలా లేజర్ షో లు వుంటాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం బోనాల నిర్వహణకు 15 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఈ యేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 కోట్ల రూపాయలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భక్తులు లక్షలాదిగా హాజరయ్యే ఆషాఢ బోనాల ఉత్సవాలను విజయవంతంగా చేపట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి అన్నారు. దేవాలయాల ప్రాంతాల్లో నివసించే స్థానిక ప్రజలు ఈ దిశగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీలు ప్రజలను కలుపుకుపోవాలని, బాగా కష్టపడి బోనాల ఉత్సవాలను జయప్రదం చేయాలని సూచించారు. దేవాలయాలకు సమీపంలోని ప్రైవేట్ హాస్పటల్స్, ఫైర్ స్టేషన్ లతో నిరంతరం కాంటాక్ట్ లో ఉంటూ సహాయ, సహకారాలు పొంది విధంగా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. బోనాలకు ఎంతమంది హాజరైనా ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాల కల్పన విషయంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి స్పష్టం చేశారు.

# వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి

- గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి
- సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**విజయవాడ, జూలై 6 (వార్తాప్రభ) :** వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చునీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమిచవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాలిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ (ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్, శాసనమండలి సభ్యులు పి.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాసన్ పర్యావరణహితంగా వ్యర్థాల నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను తెలియచేశారు. చెట్ల నుంచే రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతోందనీ, వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందనీ, ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు. వ్యర్థాల నిర్వహణ ద్వారా వచ్చే వర్మీ కాస్ట్ కు మార్కెట్లో డిమాండ్ ఉందని దీనిపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. భూమికి సేంద్రీయ పదార్థాలు, పోషకాలు జోడించడంలో వర్మీ కాస్ట్ పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారన్నారు. రీ సైకిల్ కాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.

**అందరి భాగస్వామ్యంతో వర్క్ షాప్..** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్ గా మారుతోందనీ, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్ ప్రతినిధులతోపాటు, వివిధ వర్గాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ విధమైన వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయనీ, పర్యావరణానికీ మేలు కలుగుతుందన్నారు.

# ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మిస్తాం

- రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్





**విజయవాడ,జూలై 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ దిశగా ముందుకు సాగుతోందని, పేదలకు అవసరమైన వైద్య సదుపాయాల కల్పనకు దాతలు సహకారం అందించాలని రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మంత్రి పెనమలూరు మండలం యనమలకుదురులో నూతంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును(పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం), రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, స్థానిక శాసన సభ్యులు బోడే ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రిలోని పలు విభాగాల వార్డులు, అధునాతన పరికరాలు, ఇతర వైద్య సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ మాదిరిగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణ ప్రక్రియలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వామ్యం అవుతూ సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత పేద ప్రజల ఆరోగ్యమేనని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని, రాబోయే ఐదేళ్లలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమన్నారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అనేక అధునాతన వైద్య పరికరాలు, సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని, అదనంగా వైద్యులు, స్టాఫ్ నర్స్ లు, ఇతర వైద్య సిబ్బందిని నియమించామన్నారు. ఆసుపత్రులు ప్రాణం పోసే నిజమైన దేవాలయాలన్నారు. వ్యాధుల విషయంలో అందుబాటులో ఉన్న వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ప్రాథమిక దశలోనే చికిత్స పొందాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. యనమలకుదురుతో పాటు పటమట, తాడిగడప ప్రాంత పేద ప్రజల సౌకర్యార్థం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నిర్మాణమునకు సహకారం అందించిన సామాజిక బాధ్యత, స్పృహ కలిగిన వెలగపూడి ట్రస్ట్ వారి కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతి నలుగురులో ఒకరు బిపి, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. వాటి పట్ల అశ్రద్ధ చేయకుండా గ్రామాల్లోనే అందుబాటులో ఉన్న వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకొని ముందు నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్సీ అశోక్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బోడె ప్రసాద్ సభాధ్యక్షత వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్య సేవలు అందించే విధంగా చూడాలని మంత్రిని కోరారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నిర్మాణానికి సహకారం అందించిన ట్రస్టు నిర్వాహకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతాబాయి, వెలగపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజకుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇటు ఐప్యాక్ ప్యాకప్ - అటు రాబిన్ టీంకు కీలక బాధ్యతలు..!!

(ఇస్కా రాజేష్ బాబు)



**విజయవాడ, జూలై 6 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వ్యూహకర్త రాబిన్ శర్మ బృందాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఈ బృందం సేవలు వినియోగించు కోవాలని డిసైడ్ అయ్యారు. అదే సమయంలో జగన్కు రాజకీయంగా సేవలందించిన ఐపాక్ టీం రాష్ట్రం నుంచి ప్యాక్ అప్ అయింది. రాబిన్ శర్మ టీం కి చంద్రబాబు కొత్త ఎస్సైన్మెంట్ అప్పగించారు. దీంతో, స్టా వ్యవహారాల్లో ఇక ఈ టీం కీలకం కానుంది. టీడీపీకి సేవల కొనసాగింపు ఎన్నికల్లో టిడిపి విజయానికి పనిచేసిన రాబిన్ శర్మ టీం ను కొనసాగిస్తూ చంద్రబాబు నిర్ణయించారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా రాబిన్ శర్మ బృందం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా బాధ్యతలు చేపట్టింది. గతంలో ప్రశాంత్ కిషోర్ బృందంలో పనిచేసిన రాబిన్ తర్వాత సొంతంగా షో టైం గ్రూప్ సంస్థను నెలకొల్పారు. ఈ సంస్థ టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పని చేయటం మొదలు పెట్టింది. ఏపీలో టీడీపీ విజయంతో త్వరలో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సేవలందించేందుకు సీఎం షిండే నాయకత్వంలోని శివసేన షో టైం కన్సల్టేషన్ ఎంపిక చేసుకుంది. దీంతో రాబిన్ శర్మ తన టీం తో ముంబైకి వెళ్లిపోయారు. అక్కడ పని మొదలు పెట్టారు. బ్రిటన్‌లో సునామీ: 14 ఏళ్ల పాలనకు చెక్: రిషి సునాక్ అవుట్? జగన్ సాక్ష్యంతో పిన్నెల్లి బుక్ అయినట్లే ! మంత్రి ఆనం కామెంట్స్.. క్షేత్ర స్థాయి నివేదికలు ఇదే బృందంలో కీలక బాధ్యత నిర్వహిస్తున్న శంతన్ మాత్రం ఏపీలో కొనసాగుతున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాజకీయపరమైన విధుల కోసం ఈ బృందాన్ని వినియోగించుకోవాలని టిడిపి నిర్ణయించింది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ బృందం సమావేశమైంది. తాను ఈ టీం నుంచి రానున్న రోజుల్లో ఏం కోరుకుంటున్నది చంద్రబాబు స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ బృందం క్షేత్రస్థాయిలో టిడిపి పనితీరు పైన దృష్టి పెడుతుంది. పార్టీ పరంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సూచన చేస్తుంది. పార్టీ బలోపేతానికి ప్రణాళిక రూపొందిస్తుంది. ఐప్యాక్ టీం ప్యాకప్ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకొని నివేదిస్తుంది. ప్రజాభిప్రాయ అధ్యయన నివేదికనలో ఎప్పటికప్పుడు పార్టీకి అందిస్తుంది. 2019లో జగన్ అధికారంలోకి రావటానికి సహకరించిన ప్రశాంత్ కిషోర్ నాయకత్వంలోని ఐప్యాక్ టీం తరువాతి కాలంలో రుషిరాజ్ సింగ్ నాయకత్వంలో వైసీపీ కోసం పని చేసింది. తాజా ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తరువాత ఆ టీం మొత్తం రాష్ట్రం నుంచి వెళ్లిపోయింది. ప్రస్తుతం వైసీపీ రాజకీయంగా ఎవరితోనూ కొత్త ఒప్పందాలు చేసుకోలేదు. గత అయిదేళ్ల కాలంలో జగన్ కు ఐప్యాక్ అందించిన సేవల తరహాలోనే ఇప్పుడు శంతన్ టీం టీడీపీకి పని చేయనుంది.

## వార్తాప్రభ - పంచాంగం

**ఆదివారము 7-7-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

ఆషాఢ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**ఆదివారము, జూలై 7, 2024**

రాహుకాలం - 17:16 నుండి 18:55 వరకు

యమగండం - 12:21 నుండి 14:00 వరకు

అమృత ఘడియలు - 23:19 నుండి 01:00, జూలై 08 వరకు

దుర్ముహూర్తం - 16:53 నుండి 17:45 వరకు

తిథి - విదియ 05:00 వరకు

నక్షత్రం - పుష్యమి పూర్తి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. మీ ఇంటికి అవసరమైన కొన్ని వస్తువులను కొనుగోలు చేయడానికి మీ జీవిత భాగస్వామితో కలిసి మార్కెట్‌కి వెళ్లొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ కుటుంబ జీవితంలో పురోగతి ఉంటుంది. ఈరోజు మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వ్యాపారులకు ఈరోజు ఆర్థిక లాభాలు వచ్చే అవకాశాలున్నాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలి. మీ జీవిత భాగస్వామి నుండి సలహా తీసుకోవాలి. అప్పుడే మీరు విజయం సాధిస్తారు. మీ కుటుంబంలో ఏమైనా గొడవలు జరిగితే ఈరోజు సద్దుమణిగినట్లుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారికి ఈరోజు ప్రేమ జీవితంలో మధురానుభూతి ఉంటుంది. మీరు ఎక్కడికైనా వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. దీని వల్ల మీ జీవిత భాగస్వామి ముఖంలో సంతోషం కనిపిస్తుంది. విదేశాలకు వెళ్లే అవకాశం బలంగా ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ ఖర్చులను నియంత్రించాల్సి ఉంటుంది. ఎందుకంటే అధిక షాపింగ్ మిమ్మల్ని ఇబ్బందుల్లోకి నెట్టొచ్చు. కాబట్టి మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఖర్చు చేయాలి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో పని చేసే వారు ఏదో ఒక పనికి సంబంధించి మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. ఉపాధి రంగంలో మార్పు వచ్చే వాతావరణం ఉంటుంది. మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తే అది ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తల్లిదండ్రులతో కలిసి తీర్థయాత్రకు వెళ్లాలని ప్లాన్ చేసుకోవచ్చు. మీ స్నేహితుడి కోసం కూడా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు పరీక్షకు సిద్ధం కావడానికి మరింత ఏకాగ్రత అవసరం.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ పిల్లల నుంచి కొన్ని శుభవార్తలు వింటారు. ఈరోజు మీ కుటుంబ ఆస్తి ద్వారా కూడా ప్రయోజనం పొందుతారు. మీరు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలనుకుంటే, మీకు అదృష్టం లభిస్తుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ సభ్యుని ఆరోగ్యం గురించి ఆందోళన చెందొచ్చు. ఈ కారణంగా, కుటుంబ వాతావరణం కొంత నిరాశలో ఉండొచ్చు. మీరు కోరుకున్న విద్యను పొందడానికి మీరు మరింత కష్టపడాల్సి రావొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పని విషయంలో మంచి ఫలితాలొస్తాయి. దీంతో మీ మనసులో ఆనందంగా ఉంటుంది. ఉద్యోగులకు కార్యాలయంలో పురోగతి లభిస్తుంది. విద్యార్థులకు చదువులో కొన్ని ఆటంకాలు ఎదురవుతాయి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఎవరికైనా డబ్బు ఇవ్వాలని ఆలోచిస్తుంటే అలా చేయకండి. ఎందుకంటే ఈరోజు మీ డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఉద్యోగులకు ఈరోజు కార్యాలయ వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు.** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో మంచి ఫలితాలొస్తాయి. మీరు చేసే వ్యాపారంలో సోదరుల మద్దతు లభిస్తుంది. మీ ఆర్థిక స్థితి బలోపేతం చేస్తుంది. మీ వైవాహిక జీవితంలో కొంత మానసిక ఒత్తిడి ఉండొచ్చు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలచినవారు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టెంబర్స్, సిమెంట్ ప్రైమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పెయింట్స్, అల్యూమినియం పెయింట్స్, కెపిఎస్ గ్రే ఎన్‌సి థిన్నర్, బిరువా ఫర్నిచర్‌కు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRORS
cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

## సర్టిఫికెట్ పడిపోయినది

కంభం శకుంతల, త్రండ్రి /కె యస్ ప్రకాశరరావు. నా పదవ తరగతి సర్టిఫికెట్ (మార్క్ లిస్ట్) పడిపోయినది.. దయచేసి దొరికినవారు ఈ క్రింద అడ్రెస్స్ లో ఇవ్వగలరు. కె శకుంతల 16-36-21/a సాంబమూర్తి నగర్, కాకినాడ 533 001.

సెల్ : 8919901239

# నూజివీడు ఇకనుండి స్మార్ట్ సిటీ





**నూజివీడు,జూలై 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర సమాచార, గృహా నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో మూడు రోజులుగా నూజివీడు పట్టణంలో పారిశుధ్య పనులు యుద్ధప్రాతి పదికన జరుగుతున్నాయి. పట్టణంలోని డ్రైనేజ్ లలో సిల్ట్ పూడిక తీత మరియు శానిటేషన్ పనులు అతివేగంగా కొనసాగుతున్నాయి. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని మంత్రివర్యులు చేసిన హెచ్చరికలతో మున్సిపల్ సిబ్బంది ముని పెన్నడూ లేనివిదంగా మొత్తం పట్టణంలోని డ్రైనేజ్ లు శుభ్రం చేయడం, ఖాళీ స్థలాల్లో దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లడం, అన్ని వార్డుల్లోనూ రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, రోడ్ల ఇరువైపులఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం తదితర పారిశుధ్య పనుల నిర్వహణపై నూజివీడు పట్టణ ప్రజలు సర్వత్రా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయడం, త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేసి, ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక నుండి నగర ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తామని దీనికంతటికీ కారణమైన మంత్రి కొలుసు పార్థసారథి, మున్సిపల్ సిబ్బందికి నూజివీడు పట్టణ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆశిస్తూ అభివృద్ధిలో మా వంతు సహాయసహకారాలు అందిస్తామని నగర వాసులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామిరెడ్డి, మున్సిపల్ శానిటేషన్ ఎన్స్పెక్టర్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారు.

# విధులకు ఆటంకం కల్గించి భయభ్రాంతులకు గురిచేసిన డీలర్ పై కేసు నమోదు చేయాలి

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,జూలై 6 (వార్తాప్రభ) :** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం 'కోరుమానిపల్లె'లోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని విధులకు ఆటంకం కల్గించి భయభ్రాంతులకు గురిచేసిన డీలర్ పై కేసు నమోదు చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస రావులు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అసభ్య పదజాలంతో దూషించిన రేషన్ డీలర్ ను కఠినంగా శిక్షించాలని విన్నవించారు. ఎం.ఇ.ఒ అనుమతిలేకుండా రేషన్ బియ్యాన్ని పాఠశాల గదుల్లో పెట్టొద్దన్న ఉపాధ్యాయుడిపై డీలర్ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడం సరికాదన్నారు. టీచర్ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోందని విశదీకరించారు. సంఘటన జరిగి ఆరు రోజులవుతున్నా బాధిత ఉపాధ్యాయుడికి రక్షణ ఇవ్వకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని విశ్లేషించారు. ఒకవైపు ముఖ్యమంత్రి ఉద్యోగులను, ఉపాధ్యాయులను గౌరవించాలని నేతలను హెచ్చరించినప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం, బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్టాప్ డయేరియా కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొనాలి డా. చప్పిడి



**కాకినాడ,జూలై 6 (వార్తాప్రభ) :** బాలాజీ సర్వే సెంటర్ కాస్మోపాలిటిన్ క్లబ్ నందు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.ఎం.పి సొసైటీ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా.చప్పిడి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఏ గోపికృష్ణ బ్రెయిన్ స్ట్రోక్ సంబంధించిన విషయాలను దీనికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రధమ చికిత్సను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డా.చప్పిడి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల పాత్ర గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ముఖ్యమైనదని ప్రతి ఒక్కరికి గవీరి అవసరం ఏదో ఒక సందర్భంలో వస్తుందని అలా అని ఎవరు కూడా పరిధికి మించి వైద్యం చేయడం సరైన పద్ధతి కాదు అని మన పరిధిలో వైద్యం చేస్తూ ప్రభుత్వం నిర్వహించే వైద్యపరమైన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం డయేరియా ప్రజలుతున్న నేపథ్యంలో గ్రామీణ వైద్యులంతా స్టాప్ డయేరియా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందరికీ వివరించాలని తెలిపారు. అనంతరం అతిథులు డాక్టర్ గోపికృష్ణ, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ కృష్ణచైతన్య, అలై వనుం శ్రీనివాసరావులకు చిరు సత్కారం చేయడం జరిగింది. గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తను వృత్తిరీత్యా వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్టాప్ డయేరియా కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన విషయాలను గూర్చి గ్రామీణ వైద్యులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి శోభన్ బాబు, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కేవివి. సత్యనారాయణ, సొసైటీ కోశాధికారి దంగేటి వెంకటరమణ(చిన్నబాబు), ఈసీ మెంబర్ కాదా లలిత, సీనియర్ సభ్యులు దేవానంద్ లకు అతిధులు సభ్యుల చేతుల మీదుగా చిరు సత్కారం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రముఖ ఫార్మా డెలిగేట్స్ కంపెనీ ఐడిపి మేనేజర్ బిహెచ్ శ్రీనివాసరావు, టీఎం కే బాల గణేష్ వారి కంపెనీ ఔషధాలను గూర్చి సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంసాని శ్రీనివాసరావు, కె.ఎన్.ఎస్.ఎస్ నారాయణ, కే టీవీ ప్రసాద్, వందనం శ్రీనివాస్, వనుం ఉపేంద్రనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా భారతి జిల్లా అధ్యక్షులుగా అల్లాడ శరత్



**అమలాపురం,జూలై 6 (వార్తాప్రభ) :** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడా భారతి నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అల్లాడ శరత్ బాబును మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఆశెట్టి ఆది బాబు, చింతలపూడి సత్తిబాబు, యాళ్ళ బాబి తదితరులు సత్కరించి అభినందనలు తెలిపారు.

# కాలువ నరసయ్య కు ఘన నివాళులు అర్పించిన బీసీ నేతలు డాక్టర్ కొమ్ము,భేరి



**హైదరాబాద్, జూలై 6 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు, స్వర్గీయ కాలువ నరసన్న యాదవ్ ఐదవ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోమ్ము అశోక్ యాదవ్, బీసీ నేత భేరి రామచందర్ యాదవ్ లు ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి మీ వాళ్ళు అర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, భేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ కాలువ నరసన్న యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని, యాదవ జాతి ముద్దుబిడ్డ... అన్నా అంటే నేనున్నా అంటూ వచ్చి ఆపదలో ఆదుకునే గొప్ప మనసున్న మనిషి కాలువ నరసన్న యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గొల్ల కురుమల కోసం ఊపిరి ఉన్నంతవరకు కులం కోసమే పని చేసి, ఎన్నో సహకార సంఘాలు స్థాపించి, సంఘాలను ఐక్యం చేసి న గొప్ప మహానుభావుడు అని అన్నారు. ఈరోజు కరీంనగర్ లో స్థాపించిన అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గుండ్ర రాజన్న యాదవ్ కి, కరీంనగర్ జిల్లా గొల్ల కురుమల అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజన్న యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్, యాదవ సంఘం నాయకులు మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# డి ఎస్ పి కార్యాలయ నిర్మాణానికి 5 లక్షలు విరాళం

● కాకాని బాబు ను సన్మానించిన మంత్రి పార్థసారథి



**హనుమాన్ జంక్షన్,జూలై 6 (వార్తాప్రభ) :** నూజివీడు డిఎస్పి కార్యాలయం నూతన భవనం నిర్మాణ పనులకు నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి సూచన మేరకు హనుమాన్ జంక్షన్ ప్రముఖులు, బాపులపాడు మాజీ ఉప సర్పంచ్, లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు 5 లక్షల రూపాయలు విరాళంగా మంత్రి పార్థసారధి చేతుల మీదుగా నూజివీడు డిఎస్పి డి.లక్ష్మయ్య కు అందజేశారు.. డీఎస్పీ కార్యాలయం త్వరితగతిన పూర్తి అవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారధి తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి పార్థసారథి , డి ఎస్ పి లక్ష్మయ్య కాకాని బాబు ను ఘనంగా సన్మానించారు.

# రామంతపూర్ అధ్యక్షునిగా పింజర్ల రఘు యాదవ్



**హైదరాబాద్ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**–గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గల రామంతాపూర్ యాదవ సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులు గా పింజర్ల రఘు యాదవ్, ఉపాధ్యక్షులుగా పిల్లి నర్సింహ్మా యాదవ్, జనరల్ సెక్రటరీగా చిట్టబోయిన అశోక్ యాదవ్, ట్రెజరర్ గా అల్లాడి రాము యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక్కెనారు. ఈ సందర్భంగా యాదవ సంఘం,గ్రేటర్ హైదరాబాద్ చైర్మెన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ నూతన కమిటీకి శాలువాలతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఎస్పీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య హేయమైన చర్య

■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు...శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆర్మ్ స్ట్రాంగ్ మరణం బహుజన సమాజానికి ఒక తీరని లోటని,ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే స్పందించి



దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశా రు.తమిళ నాడు బహుజన యోధుడు గా గుర్తింపు పొంది పేద ప్రజల సమస్యల పరిష్కారా నికి.ఆర్మ్ స్ట్రాంగ్ కృషి చేశారని ఆయన ఎదుగు దలను ఓర్వలేక దుండగులు హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. .బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మానవతావాదులు ఈ క్రూరమైన ఘటనను తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు...నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని బహుజన వాదాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు..

# సమస్యల పరిష్కారానికై కలెక్టరుకు వినతి!!

■ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోండి ■ డివిజన్ పరిశుభ్రత కోసం ట్రాక్టర్ కేటాయించండి ■ డ్రైనేజ్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయండి ■ కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ రామగుండం: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు ఆ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోండి అని కలెక్టరును కోరినట్లు వివరాలు తెలిపారు కార్పొరేటర్. డివిజన్ పరిశుభ్రత కోసం పాడైపోయిన, శిథిలావస్థలో ఉన్న ట్రాక్టర్ స్థానంలో కొత్త ట్రాక్టర్ కేటాయించండి అని, 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజ్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయండి అని పత్రంలో కోరినట్లు తెలిపారు

# బాలానగర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీసీపీ సురేష్ కుమార్



**కూకట్ పల్లి, జులై 6 (వార్తాప్రభ):** బాలానగర్ పోలీస్ స్టేషన్ ను డిసిపి సురేష్ కుమార్ శనివారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని ఫైళ్లను పరిశీలించి కేసుల వివరాలను సీఐ నవీన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సిబ్బంది ఫ్రెండ్లీ పోలీసు లో భాగంగా ప్రజా పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.


**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**O.S. No. 5/2023**
Between :-
దోమన చిన్నం నాయుడు ...వాది
మరియు
మురాల అశోక్ కుమార్ ... ప్రతివాది
S/o. (లేటు) వెంకటేశ్వరరావు, నందమూరు గ్రామం, పెడన మండలం, క్రిష్ణా జిల్లా.
**ప్రస్తుత నివాసం :**
డోర్ నెం. 30-555, ముస్తాఖాన్‌పేట, మచిలీపట్నం.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 31-07-2024నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 31-07-2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**సోడిశెట్టి బాలాజీరావు**
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.
5-7-2024



**IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, (SENIOR DIVISION) VIJAYAWADA**
**DEBTOR I.P. No. 20/2021**
Between :-
Kovvuri Naga Jyothi ... Petitioner
And
Parvataneni Srinivasa Rao And Six Others ... Respondents
**Respondent No. 07** :
Ammireddy Srinivas, Hindu, Aged About 46 Years, R/o. Plat No. 70, 5th Lane, G.D.O. Colony, Gurunanak Nagar, Vijayawada, NTR District.
The above Petition stands posted for Your appearance on 23-07-2024 at 10-30 A.M., If You have any objections in the above I.P. case you should appear before the above said Court, on that Day, either in Person or through Advocate, failing which Honourable Court will be passed exparty orders against You.
(BY COURT ORDER)
**PENUMALA RAM BABU**
B.Com., BL.,
ADVOCATE & NOTARY
D.No. 23-39-42A, Laxmi Nagar, Satyanarayana Puram, VIJAYAWADA-520011.
Cell No. 9460532654/9248529999
05-07-2024


# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

■ రాత్రులు మేల్కొంటున్న దొంగలు ■ భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు ■ తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి ■ (వార్త ప్రభ) విలేకరితో చిట్ చాట్ చేసిన బి ఆర్ ఎస్ మండల నాయకుడు పెద్ద మల్ల నరేందర్ ప్రసాద్ (నరి)



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలో నిఘా నేత్రలు నిద్రపోతున్నాయి అంటున్న టిఆర్ఎస్ మండల నాయకుడు నరేంద్ర ప్రసాద్ (నరి) కొద్దిరోజుల క్రితం నాయకులు గూడెం గ్రామంలో ఆటో దొంగతనం జరిగింది గతంలో సుజాతనగర్లో పలు వ్యాపార దుకాణాల్లో చోరీ జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి ప్రధాన కుడళ్ళు లో సీసీ కెమెరాలు పనిచేసే ఉంటే చోరీలు జరిగినచోట దొంగలను గుర్తుపట్టే అవకాశం ఉండేదని కానీ సుజాతనగర్ లో పనిచేయని సిసి కెమెరాల వల్ల ఆ పరిస్థితి కనబడట్లేదని అన్నారు సిసి కెమెరాలు పనిచేసే ఉంటే రాత్రిళ్ళు సుజాతనగర్ లో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయొచ్చని అన్నారు తరచూ జరుగుతున్న దొంగతనాలతో గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయని ఇళ్ళ ముందు ఉన్న వాహనాలు చోరీలకు గురవుతున్నాయని ఇకనైనా సంబంధిత అధికారులు నిఘా భద్రత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చొరవ చూపాలని సుజాతనగర్ ప్రజల గుండెల్లో ధైర్యం నింపాలని (వార్తా ప్రభ) విలేకర్ తో ఆయన అన్నారు

# మడమ తిప్పని "భాయ్" చారిత్రక నిర్ణయాలు!!

■ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కఠిన నిర్ణయాలు

■ ప్రజా రవాణాకు మార్గం సుగమం చేస్తున్న కూల్చివేతలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మడమ తిప్పని భాయ్ చారిత్రక నిర్ణయాలు రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం పట్టపగలే కనిపించాయి. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కఠిన నిర్ణయాలు 95 శాతం పైగా ప్రజలకు ఆమోదయోగ్యంగానే అనిపిస్తున్నది. ప్రజా రవాణాకు మార్గం సుగమం చేస్తున్న కూల్చివేతలు పదుల సంఖ్యలోని బాధితులకు ఇబ్బందికరంగా అనిపించినా వారికి సైతం హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పునరావాసం కల్పించే ప్రయత్నం నెరవేరడానికి కాలం అవసరం. ఏది ఏమైనా నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులు ఏళ్లకు ఏళ్లుగా ఇబ్బందికరంగా మారిన దృష్ట్యా కూల్చివేతలు ప్రారంభించినటువంటి రామగుండం నగర పాలక సంస్థ ఆ పనిని త్వరితగతిన పూర్తిచేసే దిశగా పనులను కొనసాగిస్తున్నది.

# రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించవద్దు!!

■ ఏజెన్సీ ఏరియాలలోని కంపెనీలను ప్రైవేటుపరం చేయొద్దు ■ కోయగూడెం బ్లాక్ సింగరేణికే కేటాయించాలి ■ సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకుంటాం ■ గోల్ల రమేష్, బానోత్ కర్ణ ఌ– సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు




**పెద్దపల్లి/ గోదావరిఖని: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించవద్దు అని ఏజెన్సీ ఏరియాలలోని కంపెనీలను ప్రైవేటుపరం చేయొద్దు అని డిమాండ్ చేస్తూ తమ గలం వినిపించారు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గోల్ల రమేష్, బానోత్ కర్ణ. ఈమెయిల్ కోసం వారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి మాట్లాడారు. రాజ్యాంగానికి కట్టుబడి నియమ నిబంధనలు పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోయగూడెం బ్లాక్ సింగరేణికే కేటాయించాలి అని సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకుంటాం అని హెచ్చరించారు. తెలంగాణకి తల మాణిక్యమైన సింగరేణి సంస్థపై కేంద్ర ప్రభుత్వం కపట బుద్ధి స్పష్టంగా కనిపిస్తున్నదని తీవ్రంగా మండిపడ్డారు. హై కోర్టు ద్వారా తమ పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ మీ మాతృమూర్తి పేరు మీద ఒక మొక్క నాటండి

## –బిజెపి నేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జులై 6 (వార్తాప్రభ):**డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని "ఏక్ పేడ్ మాకే నామ్" (ఒక మొక్క అమ్మ పేరు మీద) పేరుమీద గౌతమీ నగర్ మున్సిపల్ పార్కులో మొక్కను బిజెపి నేత,కాలనీ ముఖ్య సలహాదారు కసిరెడ్డి భాస్కరరెడ్డి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతీ ఒక్కరు ఒక మొక్క మీ అమ్మ పేరు మీద నాటాలని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె సురేందర్, యాళ్ల శ్రీవాణి,అనూరాధ, బాలాజి, కవిత,స్వాతి,తనవ్, నవీన్,వెంకటేష్ తో పాటు పలువురు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా –డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం –డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్,జులై,6:(వార్తా ప్రభ)** 8వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని సంతోష్ నగర్ కాలనీ లో కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో 3 లక్షల యు జి డి నిధులతో 90 మీటర్ల భూగర్భ డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో డివిజన్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పానుగంటి బాబు, నాయకులు రంగ శ్రీమన్నారాయణ రమణప్ప, బాలు, నర్సింలు డివిజన్ మహిళలు, భారతి, పద్మ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బడా గాడిల బరితెగింపు వేషాలు!!

■ విచ్చలవిడిగా రోడ్లపైనే పార్కింగ్ ■ ట్రాఫిక్ రూల్స్ బేఖాతరు... ఎవరేం చేస్తారులే అంటూ నిర్లక్ష్యం ■ కనిపించని ట్రాఫిక్ పోలీస్ పెట్రోలింగ్...జరిమానాలు... అవగాహన ■ గుంతల రోడ్లపై భారీ వాహనాల అన్ లోడింగ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి వ్యాపార సము దాయాల స్థలంగా పేరుగాంచిన లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతంలో బడా గాడిల బరితెగింపు వేషాలు నిత్యం దర్శనమిస్తున్నాయి. ట్రాఫిక్ రూల్స్ బేఖాతరు చేస్తూ భారీ వాహనాల అన్ లోడింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. అసలే గుంతల, ఇరికిరుకు రోడ్లు... భారీ వాహనాల నిలుపుదలతో పాదాచారులకు, బైక్ చోదకులకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని రోడ్డుపై వెళ్లడానికి కష్టంగా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే పట్టణంలో రోడ్లు ఇరుకైనవి. దీనికి తోడు వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఎదురెదురుగా రెండు పెద్ద వాహనాలు వస్తే ట్రాఫిక్ జామ్ కావాల్సిందే అని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తామని ప్రకటనలు ఇచ్చే అధికారులు ఇలాంటి దృశ్యాలు నిత్యం దర్శనం ఇస్తున్న కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీస్ పెట్రోలింగ్ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు. భారీ వాహనాల యజమానులకు డ్రైవర్లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మొక్కలు నాటుదాం... పచ్చని భారతదేశాన్ని నిర్మిద్దాం!!

■ దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ ■ కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)** మొక్కలు నాటుదాం... పచ్చని భారతదేశాన్ని నిర్మిద్దాం అని రామగుండం నియోజకవర్గం ప్రజలను కోరారు బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు శనివారం నియోజకవర్గ పరిధిలోని బూత్ నంబర్స్ 120, 121,221, 222, 63, 64, 67,135, 136 లలో ఆ బూత్ ల యొక్క అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ....సమైఖ్య భారతావని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్‌ముఖర్జీ ఆశయ సాధన కోసంగాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు!!

◆ ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి ◆ పచ్చదనం పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి ◆ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జులై 6 (వార్తాప్రభ ప్రతినిధి)**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. ఈ మేరకు శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు కలెక్టర్, ఎమ్మెల్యే. పచ్చదనం పెంపొందించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చంటి పిల్లలగా పెంచి పెంపకం చేయాలని పిలుపునిచ్చారు. వర్షాకాలం నేపథ్యంలో శుభ్రత, పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. వీరితో పాటుగా నగర మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు, తహశీల్దార్, పోలీస్ అధికారులు డివిజన్లలో పర్యటించారు.

# అందరికీ ఆరోగ్యం మన గ్రామ పంచాయతీ లక్ష్యం

◆ ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి

**విస్సన్నపేట జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేజర్ గ్రామపంచాయతీ అయిన మండల కేంద్రంలో అంటు రోగాలు ప్రబలకుండ డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు రహదారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి



నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో వార్డు నెంబర్ల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో స్థానిక గ్రామపంచాయతీని ఉరుకులు పెట్టే దిశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన ముందుకు వెళుతున్నట్లు ఉప సర్పంచ్ చెప్పారు. పనులను ఈవో హరికృష్ణ పర్యవేక్షించారు.

# ఎడిటోరియల్

## తెలుగు రాష్ట్రాల పంచాయితీలకు నిజమైన పరిష్కారం ఇదే

విడిపోయి కలిసి ఉందామన్న నినాదానికి తగ్గట్లే.. తెలుగు నేల రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత కలిసి ఉండేలా రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ప్రయత్నించటం లేదన్న విమర్శ అంతకంతకూ ఎక్కువ అవుతోంది. రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాల్లోని ప్రజలు అరమరికలు లేకుండా కలిసిపోతున్న పరిస్థితి. ప్రజలకు లేని పంచాయితీలు ప్రభుత్వాలకు ఎందుకు ఉంటున్నాయంటే.. రాజకీయ అంశాలే కారణంగా చెప్పాలి. భావోద్వేగ రాజకీయాల్ని నడిపే నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ చేసిన ఘనకార్యాలే ఇప్పుడు తలనొప్పులుగా మారాయన్న మాట వినిపిస్తోంది. విభజన అనంతరం తలెత్తిన పంచాయితీల్ని ఒక కొలిక్కి తీసుకురావాలన్న ఆలోచన కేసీఆర్ ఎప్పుడూ చేయలేదు. ఆ మాటకు వస్తే ఆ అంశాలపై ఆయనకు అంత ఆసక్తి కూడా లేదనే చెప్పాలి. లేదంటే.. పదేళ్ల గడువు పూర్తి అయ్యాక.. హైదరాబాద్ లోని కొన్ని భవనాలు తమ అధీనంలో ఉన్నవి తిరిగి ఇచ్చేస్తామని లేఖలు రాసినా స్పందించిన తీరును ఏమనాలి? ఎలా చూడాలి? నిజానికి విభజన పంచాయితీ లెక్కలు తేలాలంటే.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుంటే ఎప్పటికి లెక్క తేలదనే చెప్పాలి. ఎందుకుంటే.. ముందుచూపుతో.. స్నేహపూరిత వాతావరణంలో ఏమైనా నిర్ణయాలు తీసుకుంటే ఆయా అంశాల్ని ఆయా రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బ తీసేలా చేశారంటూ రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేయటం చేస్తారు. దీంతో.. అడుగు ముందుకు పడకుండా.. స్టేటస్ కో కొనసాగేందుకే మక్కువ చూపుతారన్న మాట వినిపిస్తోంది. నిజానికి విభజన సమస్యల చిక్కుముళ్లను విప్పదీసే అవకాశం కేసీఆర్ కే ఉందని చెప్పాలి. కారణం.. పేచీ పెట్టేదే ఆయన అయినప్పుడు.. ఆయనే ఆ బాధ్యతను పూర్తి చేస్తే పంచాయితీనే ఉండేది కాదు. ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వం ఏదైనా ఒక అడుగు ముందుకు వేసి.. వివాదాల్ని పరిష్కరించుకునేందుకు వీలుగా ఒక విషయంలో వెనక్కి తగ్గి.. మరో అంశంలో ఒక అడుగు ముందుకు వేస్తే.. నానా యాగీ చేసేందుకు కాచుకొని ఉన్నారు కేసీఆర్ అండ్ కో. అలాంటప్పుడు ఆయనకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు రేవంత్ సర్కారు మరింత మొండిగా ఏపీ ముందు సాధ్యం కాని.. ఆచరణ వీల్లేని ఎజెండాను సిద్ధం చేసింది. ఇలాంటి వాతావరణంలో జరిగే సమావేశం కారణంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అవుతారే తప్పించి.. వారి భేటీ కారణంగా రెండు రాష్ట్రాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్న మాట వినిపిస్తోంది. నిజానికి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం మీద నిజమైన కమిట్ మెంట్ ఉంటే దానికో మార్గం ఉంది. కేంద్ర హోం మంత్రి, రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్లతో పాటు.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. విపక్ష నేతలతో ఒక కమిటీగా మారటం.. అందులో ఇద్దరు చొప్పున మంత్రులను రెండు రాష్ట్రాల వారు ఉండేలా చూడటంతో పాటు రెండు రాష్ట్రాల సీఎస్ లకు ఇందులో చోటు కల్పించాలి. ఒక విధంగా చెప్పాలంటే సమస్యల్ని పరిష్కరించాలనే తలంపు నిజంగా ఉంటేనే ఈ తరహా కమిటీ ఏర్పాటు పెద్ద కష్టమైనది కాదు. నిజానికి విభజన పంచాయితీలకు అసలుసిసలు ఔషధం ఇదే అవుతుంది. రెండు రాష్ట్రాల్లోని కోట్లాది మంది తెలుగు ప్రజలకు మేలు చేసేందుకు అదే పనిగా నాన్చాల్సిన అవసరం లేదు. ఒకరు ఒక విషయంలో తగ్గితే.. మరొకరు ఇంకో విషయంలో తగ్గితే సరిపోతుంది. అంతే తప్పించి రాష్ట్ర ప్రయోజనాల పేరుతో కొత్త అంశాల్ని తెర మీదకు తీసుకొస్తే పంచాయితీ మరింత పెద్దది కావటమే తప్పించి.. పరిష్కారం లభించదు. ఇప్పుడు ప్రస్తావించిన కమిటీ ఏర్పాటు విషయానికి వస్తే.. ఇలాంటివి ఇప్పుడున్న రాజకీయ వాతావరణంలో ఇలాంటి ఐడియల్ కమిటీ ఏర్పాటును ఆశించటం అత్యాశే అవుతుంది. కాదంటారా?

## పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకా తప్పనిసరి



**చేజర్ల జులై 06 (వార్తాప్రభ)** ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా శనివారం చేజర్ల మండలంలోని పశు వైద్యశాలల నందు ఉచితముగా యాంటీ రేబిస్ టీకా పెంపుడు కుక్కలకు చేయడం జరిగినది. ఈ సందర్భంగా చేజర్ల మండల పశు వైద్యాధికారి పి రాజేష్ పెంపుడు కుక్కల యజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులలో రేబిస్ వ్యాధి అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఈ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కుక్కల యజమాను లకు వివరించడం జరిగినది. ప్రతి సంవత్సరం విధిగా పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకా ఇప్పించ వలసిందిగా కుక్కల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మకెవరు సాటి!



అమ్మ వెంట నడిస్తే
ఆనందం ఉదయించును
ఆమె మాటలు వింటే
జీవితం బాగుపడును
తొలి గురువు అమ్మ కదా!
శ్రేయస్సు కోరు సదా!
పెడచెవిని పెడితే కనుక
జీవితమగును వృధా!
అమ్మ చూపు బాటలో
ఉన్నతంగా ఎదిగిపో!
ఆమె ప్రేమ తోటలో
ఆహ్లాదం పొందుకో!
అమ్మలా త్యాగమూర్తి
అవనిలో లేదు లేదు
ఆమె ఇచ్చు ఘన స్ఫూర్తి
ఎవ్వరికీ రాదు రాదు
విశ్వంలో అమ్మ మేటి
లేరెవరు ఆమెకు సాటి
సదన కోవెలలో దేవత
కుటుంబాన ఘనాపాటి

**-గద్వాల సోమన్న**
9966414580

## తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ కు 'మధుర కవి భూషణ' పురస్కారం

**ఇబ్రహీంపట్నం, జూలై 6 (వార్తా ప్రభ ప్రతినిధి):-** స్థానిక డీఏవీ పబ్లిక్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు పరిటాల రమేష్ కు




తెలంగాణ రాష్ట్ర 'మధుర కవి భూషణ' పురస్కారం లభించింది. 'మేఘన సాహితి కళా వేదిక' వారు నిర్వహిస్తున్న 'మధురిమలు' లఘు కవిత సంకలనంలో రమేష్ 100కు పైగా కవితలను రచించారు. దీంతో 'మధుర కవి భూషణ' పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు డి.మన్మోహన్ అభినం దించారు.

## మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పై విచారణ జరిపించాలి

◆ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు



**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత వైసిపి ప్రభుత్వంలో మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ వందల కోట్ల రూపాయలు జగనన్న విద్యా కానుక పథకంలో కుంభకోణం చేశారు. వారిపై విచారణ చేపట్టాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ను పార్లమెంట్ కార్యదర్శి, మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతురావు కోరారు. వైసిపి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ కలిసి జగనన్న పథకంలో చేసిన అవినీతి పై శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విద్యార్థులకి అందించాల్సిన విద్యా కానుక కిట్లకి టెండర్లు నిర్వహించకుండానే కమీషన్ల కోసం రూ.772 కోట్లు విలువ చేసే కాంట్రాక్ట్ ను పాత వారికే కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్నికలు వుంటాయి...టెండర్లు నిర్వహించాలని తెలిసినా ఉత్తరాంధ్ర మంత్రి, ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ కలిసి పాత కాంట్రాక్టర్లకే ఎలాంటి టెండర్లు లేకుండా ఇచ్చేశారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 36.54 లక్షల మంది విద్యార్థులు ఉంటే 39.51 లక్షల కిట్లకు ఆర్డర్లు ఇచ్చి ఆ సొమ్మును వారి జేబుల్లో నింపుకున్నారన్నారు. విద్యార్థులకిచ్చే విద్యాకానుక సామాగ్రి సొమ్ము దోచుకున్న మాజీ మంత్రి బొత్సకి ఓడిపోయినా బుద్ధి రాలేదు. బొత్స తో పాటు అవినీతికి పాల్పడిన ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ ఇప్పుడు రీల్స్ చేసుకునే స్థితికి దిగజారిపోయాడు. వైసిపితో అంటకాగిన అధికారుల అందరి పరిస్థితి అలానే వుందని ఎద్దేవా చేశారు. బొత్స, ప్రవీణ్ ప్రకాష్ కలిసి చేసిన అవినీతి పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి విచారణకు ఆదేశించాల్సిందిగా కోరారు. అనంతరం విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ మాజీ ప్రెసిడెంట్ మహ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ అవినీతి చేసిన బొత్స నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి బొత్సకి లేదన్నారు. వాళ్లు చేసిన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవటానికే టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులపై బురద జల్లుతున్నారన్నారు.

## అత్తింటి వారి చేతిలో హత్యకు గురైన శ్రావణి
# ఆత్మ శాంతికై విద్యార్థుల క్యాండిల్ ర్యాలీ

◆ శ్రావణిని హత్య చేసిన అత్తింటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్






**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అత్తింటి వారింట్లో హత్యకు గురైన నాగులవంచ శ్రావణి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెను హత్య చేసిన అత్తింటివారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ విద్యార్థులు చిట్టినగర్ సెంటర్ నుంచి నెహ్రూబొమ్మ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ర్యాలీలో దాదాపు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని శ్రావణి నీ హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ టీవీ నటి నాగమణి మాట్లాడుతూ అత్తింటి వారి ఆరళ్లకు బలైపోయిన శ్రావణి కి తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. శ్రావణి భర్తను, అత్తమామలను, ఆమెను వేధించిన మిగతా కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ యువ నాయకులు గుండపు అక్షయ్ కుమార్ మాట్లాడుతూ శ్రావణి పెళ్లి సందర్భంగా 20 లక్షల రూపాయల కట్నం ,30 లక్షలు విలువైన బంగారం తదితరాలను ఇచ్చినా ఇంకా ఆశ చాలక శ్రావణినీ హత్య చేసిన అత్తింటి వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. బిజెపి నాయకులు బలివాడ శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ శ్రావణి హంతకులను కఠినంగా శిక్షించాలని కోరారు. మరే ఇతర ఆడపిల్లకు ఇటువంటి అన్యాయం జరగకుండా శ్రావణి ని హతమార్చిన వారందరినీ కఠినంగా శిక్షించి ఆడపిల్లల తల్లిదండ్రుల్లో ధైర్యం నింపాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు శ్రావణి ఆత్మ శాంతి కోసం కొద్దిసేపు మౌనం పాటించి ఆమెకు నివాళులర్పించారు.

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు



**ఇబ్రహీంపట్నం జూలై 06 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం నాడు గుంటుపల్లి లోని పశు వైద్యశాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేశారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్ అమరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పశువైద్యశాలలో, ప్రాంతీయ పశు వైద్యశాలలో, వెటర్నరీ పోలి క్లినిక్స్ వద్ద ఉచితంగా టీకాలు అందజేశారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో గల వెటర్నరీ హాస్పటల్లో డిడి కృష్ణమూర్తి, ఇబ్రహీంపట్నం ఏడి రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ కవిత ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషుల నుండి పశువులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధుల ఆధారంగా, ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ కుక్కకాటు బారిన పడిన ఒక పిల్లవాడికి టీకా మందు ఇచ్చి బ్రతికించిన రోజు ఇదే కావడం వలన జూలై 6న ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు. ఈ జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలను అప్రమత్తం చేసి, జూనోటిక్ రోగాల బారిన పడకుండా చేయడమే ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. రేబిస్ చాలా ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన వ్యాధి అని తెలిపారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల వైద్యాధికారిని పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో ఉల్లిపాయల వ్యాపారి మృతి

**కృత్తివెన్ను జూలై 6 (వార్తా ప్రభ ప్రతినిధి):-** గుర్తు తెలియని వ్యక్తులు దాడిలో ఉల్లిపాయల వ్యాపారి మృతి చెందిన సంఘటన బంటుమిల్లి మండలంలో చోటుచేసుకుంది . సేకరించిన వివరాల ప్రకారం ములపర్రు గ్రామానికి చెందిన చిగురుశెట్టి సుభాష్ చంద్రబోస్ జానకిరాంపురంలో నివాసం ఉంటున్నారు. ప్రతిరోజు తనకున్న ఆటోలో ఉల్లిపాయల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం నారాయణపురం మలుపు సమీపంలో ఆటో పంట బోధి లోకి పడిపోయి సుభాష్ చంద్రబోస్ కు తీవ్ర గాయాలయి అవటం జరిగింది. అటుగా వెళుతున్న ప్రయాణికులు గమనించి 108 లో బోస్ ను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడలోన ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతున్న బోస్ శనివారం ఉదయం విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆటో పడిపోయిన ప్రదేశంలో గాలి పంపుతో బలంగా కొట్టడంతో గాలి పంపు రాడ్డుకు రక్తం మరకలు అంటి ఉండటం మృతుడికి తీవ్రమైన గాయాలు కావటం అనుమానాలకు తావిస్తోంది. అయితే గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి కొట్టడంతోనే మృతి చెందినట్లు తన ఆధునికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై మచిలీపట్నం క్లూస్ టీం వివరాలు సేకరించారు. సంఘటనా స్థలాన్నిఅబ్దుల్ సుభాన్ సి ఐ నాగేంద్రప్రసాద్ ఎస్ ఐ వాసు పరిశీలించారు.

## గుంతకల్లు రైల్వే డీఆర్ఎం ఆఫీస్‌లో ముగిసిన సోదాలు

### సీబీఐ అదుపులో 8 మంది సిబ్బంది

**గుంతకల్లు, జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**: గుంతకల్లు రైల్వే డీఆర్ఎం కార్యాలయం వివిధ విభాగాల్లో సీబీఐ సోదాలు చేసింది. రైల్వే డీఆర్ఎం వినీత్‌సింగ్ నివాసంలో తనిఖీలు పూర్తయ్యాయి. అక్కడ భారీగా బంగారం, నగదు పట్టుబడింది. 8 మంది సిబ్బందిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌సింగ్, డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, సిబ్బంది రాజు, ప్రసాద్, బాలాజీ సీబీఐ అదుపులో ఉన్నారు. నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారిని సీబీఐ కోర్టుకు తరలించనున్నారు.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో వైదిక సిబ్బంది తో వైభవంగా ప్రారంభమైన ఆషాఢ మాస ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శనివారం ఆషాఢ శుద్ధ పాడ్యమి, శనివారం ఉదయం 8-00 గం లకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వైదిక సిబ్బంది మరియు పరిపాలన సిబ్బంది అందరూ కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గ నగర్ నుంచి ఊరేగింపుగా విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు వీరికి మంగళ వాయిద్యముల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి దర్శనం చేసుకొని, అనంతరం మహామండపం 6వ అంతస్తు చేరుకున్నారు. అనంతరం మహామండపం 6 వ అంతస్తు నందు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి వీరికి ఆశీర్వచనం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణు భట్ల శివప్రసాద శర్మ , మరియు వైదిక సిబ్బంది, పూజలు నిర్వహించి వీరికి ఆశీర్వచనం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణు భట్ల శివప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు,సహాయ కార్యనిర్వాహణాధికారి వార్లు మరియు అన్ని విభాగముల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ



**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్ఠానము, ఇంద్రకీలాద్రి పై శనివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు కమీషనర్ ఎస్.సత్యనారాయణ,కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ ఓ కే ఎస్ రామారావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము అందజేశారు ...అనంతరం ఆషాడ మాసం మొదటి రోజున, దేవస్థానం నందు ఆషాడ మాస సారె కార్యక్రమం గురించి ఈవో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారికి వివరించడమైనది. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు మరియు ఈవో సారె తెచ్చిన భక్తులచే స్వీకరించు చీరల కౌంటరు ను పరిశీలించి, భక్తులకు క్యూ ఆర్ కోడ్ తో కలిగిన చీర స్వీకరణ రసీదును అందజేశారు..

## రోడ్డు ప్రమాద బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత

**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమ్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి సేవా కార్యక్రమాల భాగంగా శనివారం రోడ్డు ప్రమాద బాధితునికి నిత్యావసర సరుకుల అందించారు. 50 డివిజన్ లో నివాసం ఉంటున్న సీరం దుర్గారావు కి ఇటీవల కాలంలో యాక్సిడెంట్లో కాలు ఫ్రాక్చర్ అవ్వడం జరిగింది. ఆయన కుటుంబానికి బియ్యం, నెలరోజులు సరిపడే నిత్యవసర సరుకులు శనివారం అందజేయడం జరిగినది. ఈ సేవ కార్యక్రమంలో బంక సురేష్ గణేష్ కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ శివ స్వామిజీ బృందం

**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్ఠానం, ఇంద్రకీలాద్రిపై శనివారం శ్రీశ్రీశ్రీ శివ స్వామీజీ బృందం



శ్రీ కనకదుర్గా అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు గాను విచ్చేయగా ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ శివ స్వామీజీ బృందంతో కలిసి శ్రీ అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ శివ స్వామీజీ కి ఈవో అమ్మవారి ప్రసాదములు అందజేశారు. అనంతరం మహామండపం 6 వ అంతస్థు నందు శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ శివ స్వామీజీ అమ్మవారి ప్రాశస్త్యము మరియు ఆషాడ మాసం విశిష్టత మరియు ఇతర అంశముల గురించి ప్రసంగించి అందరికీ అనుగ్రహ భాషణం చేశారు.

## ఘనంగా 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం

**అనుమసముద్రంపేట జులై 6 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని రాజవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో 102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు సహకార రంగంలో రాజవోలు పీఏసీఎస్ అభివృద్ధి దిశగా చేసేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పర్సన్ ఇంచార్జ్ బి సత్యనారాయణ ఏఎస్పేట ఎన్ డి సి సి బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ వి సుబ్బారెడ్డి అసిస్టెంట్ మేనేజర్ వి హరీష్ రాజవోలు పీఏసీఎస్ సంఘ సీఈవో ఎస్ రమేష్ రెడ్డి మహేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో సత్క్రియ హెూమియోపతి మరియు వెల్నెస్ క్లినిక్ ప్రారంభం

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య చేతుల మీదుగా ప్రారంభం



**ఇబ్రహీంపట్నం జూలై 06(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణంలో నూతనంగా సత్క్రియ హెూమియోపతి మరియు వెల్నెస్ క్లినిక్ ప్రారంభించారు. శనివారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య చేతుల మీదుగా అట్టహాసంగా వైద్యశాల ను ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో నేడు ఎంతో ప్రాచుర్యం పొందిన హెూమియో వైద్యశాల ప్రారంభించడం శుభపరిణామం అని తెలిపారు. కొండపల్లి పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ రాజేష్ మరియు కిరణ్మయిలను అభినందించారు. డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ప్రతి శనివారం ఉదయం 10.00 నుండి 5.00 లకు వరకు అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కొండపల్లి పట్టణంలో క్లినిక్ సేవలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేల బృందం".

### - ప్రత్యేక పూజలు చేసిన. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూలై 6(వార్తప్రభ):** శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేల బృందం దర్శించుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి కలిసి శ్రీశైల క్షేత్రానికి వెళ్లిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి... ఆలయ ప్రధాన గోపురం వద్ద దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా.. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బిజెపి నేత చిగురుపాటి కుమార స్వామి ఆధ్వర్యంలో "అమ్మ పేరిట ఒకే మొక్క"

**గన్నవరం జులై 6(వార్తాప్రభ ప్రతినిధి)** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన అమ్మ పేరిట మొక్క కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు కేసరపల్లిలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో అమ్మ పేరిట మొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కేసరపల్లి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత బిజెపి నాయకులు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దళితవాడలో బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కురుమద్దాలి ఫణి కుమార్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమ్మ పేరిట మొక్క కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈనెల 2 తేదీ నుండి 6 తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీనరీ కోసం కొన్ని వేట్ల వేలకోట్లు వెచ్చించి వాటికి సంరక్షణ చేయడం లేదన్నారు... మొక్కల విషయంలో ఈ అశ్రద్ధ పోవాలని నరేంద్ర మోడీ "అమ్మ పేరిట మొక్క" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఒక మొక్క నాటితే అమ్మకు ఎలా పోషణ కల్పిస్తామో, సంరక్షిస్తమో అలాగే మొక్కను కూడా ప్రతిరోజు నీళ్లు పోసి దానికి సంరక్షించి కాపాడాలన్నారు. మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెంచి దేశానికి పర్యావరణానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా, చేయాలని, లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, టిడిపి నాయకులు పొట్లూరి బసవరావు,మండల అధ్యక్షులు చందు,ప్రసాద్,నలగామరాజు, శ్యాం ప్రసాద్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్ర ప్రతి విద్యార్థులు అంతరిక్షయానంపై అవగాహన పెరగాలి

**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజ్ఞాన శాస్త్రాలను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి అంతరిక్ష పరిశోధనలపై మరింత అవగాహనను పెంచుకోవాలని ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త, టెలిమెడిసిన్ సోసైటీ ఆఫ్ ఇండియా (బెంగుళూరు) ప్రాజెక్ట్ మేనేజమెంట్ హెడ్ డాక్టర్ మూర్తి రెమిల్లా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష వ్యవస్థలో ఆర్యభట్ట నుంచి గగనయాన్ వరకు' అంశంపై సదస్సును ఆ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. కేబీఎన్ కళాశాల, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు, నగరంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఆయా అంశలపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష యానం 1975లో ఆర్యభట్టతో ప్రారంభమై గగన్‌యాన్‌తో అభివృద్ధిపథంలో ముందుకు దూసకుపోతుందన్నారు. భారతదేశాన్ని సాంకేతికంగా ప్రపంచంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన అంతరిక్షణ పరిశోధనలు అనేకం ఇస్రో నిర్వహించిందన్నారు. ప్రజల అవసరాలే లక్ష్యంగా అనేక పరిశోధనలను నిర్వహించిన ఇస్రో పలు ఉపగ్రహాల ద్వారా మానవ వికాసానినికి తోడ్పడుతుందన్నారు. సమాచార వ్యవస్థతో పాటుగా అనేక అంశాల్లో ఇస్రో కొనసాగించే పరిశోధనలు, ఉపగ్రహాలు అనేక నూతన ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకొచ్చాయన్నారు. అలాగే ఇస్రో విద్యార్థులకు, సాధారణ ప్రజలకు అందించే అవగాహనా కార్యక్రమాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్, అహ్మదాబాద్, డెహ్రూడాన్ వంటి ప్రాంతాల్లో ఉన్న వివిధ సంస్థలు అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నాయన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై మక్కువ పెంచే దిశగా చూడాలన్నారు. అలాగే విద్యార్థులు కేవలం కొన్ని అంశాలకే పరిమితం కాకుండా అంతరిక్ష పరిశోధనలపైనా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్



డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి కేబీఎన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కే రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వపడే వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రామ్

### ◆ టిడిపి నేత జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం జూలై 06(వార్తా ప్రభ ప్రతినిధి):-** రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన చేసిన సేవలను దేశం గుర్తు పెట్టుకుంటుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతిని పరిష్కరించుకొని కొండపల్లి మున్సిపాలిటీ బీ కాలనీ లో మరియు ఇబ్రహీంపట్నం శక్తి నగర్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తప్పకుండా అమలు చేసిన వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అన్నారు. ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయి అన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు అని తెలిపారు. మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్ రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుంది అన్నారు. స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాస రావు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు, పులి అరుణకుమారి, కూచిపూడి దిలీప్ కుమార్, కొత్తపల్లి ప్రకాష్, చుట్ట కుదురు వాసు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**అడ్డగూడూరు : జూలై 6 (వార్త ప్రభ)** ఇంటి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గట్టుసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు రవీంద్ర చారి ఇంటిపై అర్ధరాత్రి అతనిని, అతని కుటుంబంపై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు తెలుసుకొనికఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, లక్ష్మయ్య, గంగరాజు , బండి నరసింహస్వామి, బండి విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ గౌడ్, గుడేపు నాగరాజు , చంటి , నీలగిరి శ్రీను, తదితరులు ఉన్నారు.

## " మంత్రిని కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు"

### పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూలై 6(వార్తప్రభ):** గ్రేటర్ హైదరాబాద్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును శనివారం కలిశారు. పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మంత్రితో సమావేశం అయ్యారు.

## దారుణ హత్యకు గురైన బీఎస్పీ నేతకు నివాళులర్పించిన బీఎస్పీ నాయకులు

**కృత్తివెన్ను: జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తమిళనాడు బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ దారుణ



హత్యకు గురైన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని ప్రాంతాల్లో బీఎస్పీ నాయకులు, జై భీమ్ ఆర్మీ నాయకులు దళిత సంఘాలు, మరియు బీసీ సంఘాల నాయకులు నిరసనలు వ్యక్తం చేసి, దుస్సంఘటనకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. నిరసనల్లో భాగంగా కృత్తివెన్ను మండల పరిధిలో గల దళిత సంఘాల నేతలు మరియు బీసీ సంఘాల నేతలు బహుజన సమాజ్ పార్టీ నాయకులు దుండగుల యొక్క దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. బీఎస్పీ నేత ఆర్మ్ స్ట్రాంగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. హత్యకు పాల్పడిన దుండగులను చట్ట పరంగా శిక్షించాలని గుడిదిబ్బ దళిత వాడలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనలు వ్యక్తం చేసి సదరు వ్యక్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈడే కాశీ విశ్వేశ్వరరావు, బీఎస్పీ నాయకులు సాది రాజు, ఈడే రవి, పోసిన రామయ్య, ఈడే రాము, బీఎస్పీ నాయకులు, మరియు జై భీమ్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల కు ఏ ఆర్ వి వ్యాక్సిన్

**కాకినాడ,జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ లలో నీ వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ఏ.ఆర్.వి.వ్యాక్సిన్ వేయడం జరిగింది కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ వెంకట్రావు, అదనపు కమిషనర్ నాగ నరసింహ రావు హెల్త్ ఆఫీసర్ పృధ్వీ చరణ్ సూచనల మేరకు, స్నాప్ (సొసైటీ ఫర్ నేచర్ మరియు యానిమల్స్ ప్రొటెక్షన్) సొసైటీ ఆధ్వర్యంలో వివిధ డివిజన్ లలో ముఖ్యం గా జగన్నాథపురం, ఏటిమోగ ప్రాంతాలలో సుమారు 200 వీధి కుక్కలకు ఏ .ఆర్.వి.వ్యాక్సిన్ ఉచితంగా వేయడం జరిగిందని స్నాప్ సంస్థ అధ్యక్షులు శ్యామ్ తెలిపారు. శ్యామ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాబీస్ వ్యాధి సోకిన కుక్కలు వివిధ ప్రాంతాలలో ఉన్నాయని, ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు, సుమారు 180 జంతు మరియు పక్షుల నుండి మనుషులకు వివిధ వ్యాధులు సంక్రమించ కుండా, ఏ .ఆర్.వి.(యాంటీ రేబిస్) వ్యాక్సిన్ జంతువులకు ముఖ్యంగా కుక్కలకు వేయించాలని శ్యామ్ వివరించారు. స్నాప్ సొసైటీ ఆధ్వర్యంలో కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సుమారు11000 పైగా వీధి కుక్కలకు ఇప్పటి వరకు సంతాన నిరోధక అపరేషన్లు చెసి వాటికి ఏ .ఆర్.వి.వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు.

## ఎంఎల్ఏ బుద్ధప్రసాద్ కు సిపిఎం నేతల వినతి



**అవనిగడ్డ: జులై 6(వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్టణం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయాలని సీపీఎం నియోజకవర్గ ప్రతినిధులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యేగా మండలి బుద్ధప్రసాద్ నాలుగోసారి గెలిచిన సందర్భంగా సీపీఎం నియోజకవర్గ ప్రతినిధులు శనివారం సాయంత్రం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. శ్రీకాకుళం వద్ద కృష్ణానదిపై రెగ్యులేటర్ నిర్మించాలని, లంక భూముల లీజు పట్టాలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు. రోడ్లు అభివృద్ధి చేయాలని, పేదల కాలనీల్లో మౌళిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషిస్తే ఊరుకునేది లేదు



**అడ్డ గూడూర్ :జులై 6 (వార్త ప్రభ)**దళితులను దూషిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ దళిత నాయకులు బాలెంల విద్యా సాగర్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖబర్దార్ నారగోని అంజయ్య అకారణంగా దళితులను కులం పేరుతో దూషిస్తే ఊరుకునేలేదని , ఎవరైనా ఎమ్మెల్యే మందుల సామేల్ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలెంల సురేష్ , మహేందర్ , మేకల పవన్ , లచ్చయ్య , జీవన్ , సట్టు రవి , సకినాల బాలరాజు , వరుణ్ తదితరులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ ప్రతి ఒక్కరికి ఆదర్శనీయులు



**కంకిపాడు జూలై 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని కోలవెన్ను గ్రామం లోని హరిజనవాడలో బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ సర్పంచ్ సురేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు తుమ్మల జగదీష్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ ప్రతినిధులు జోగా ఆదినారాయణ,మల్లంపల్లి కళ్యాణి, లాం ప్రతాప్,మంచాల ప్రభాకర్ రావు,కోటేశ్వరరావు,జగజ్జీవన్ రావు,లాం రాజా ,అయ్యప్ప ,దారం రమేష్,తట్టుకూరి వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం

**మందమర్రి జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శుక్రవారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చిర్రగుంట గ్రామంలో పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ, గారి అదేశాల మేరకు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు కళాప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ వాటి గురించి షీ టీమ్ , డయాల్ 100 , అభయ యాప్, గురించి మరియు ఇతర రుగ్మతలపట్ల ఆట,పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించడమైనది.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ



**తొర్రూరు జులై 6(వార్తా ప్రభ)** పట్టణ కేంద్రంలో ప్రయివేట్ పాఠశాలలు స్కూల్ బుక్స్, యూనిఫామ్ పేరుతో వేలాది రూపాయల ఫీజులను వసూల్ చేస్తున్నారు. నాల్గవ తరగతి బుక్స్ కు రూ.8,100, ఐదవ తరగతికి రూ.8,280, ఎనిమిదవ తరగతికి రూ.9,500 వరకు దండుకుంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం ఈ ఫీజు వసూళ్ల దందాపై చోద్యం చూస్తున్నాడం చర్చనీయాంశంగా మారింది. ఈ అధిక ఫీజుల వసూళ్లకు విద్యాశాఖ అధికారుల అండదండలే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేట్ స్కూళ్ళపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా "కంచే చేను మేస్తే కాపు ఎవరు అనే చందగా "వ్యవహరించడం హాస్యాస్పదంగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తరగతిని బట్టి ఫీజులను తీసుకోవాల్సి ఉండగా, ఆ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అందినంతా అందుకో అన్న రీతిలో అమాయక తల్లిదండ్రులను ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన పేరుతో తల్లిదండ్రుల నుండి డబ్బులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కావున ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రతి పాఠశాలలో నోటీస్ బోర్డులను ఏర్పాటు చేసి ఫీజు వివరాలను బహిర్గతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరూద్ధంగా అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై విచారణ చేపట్టి అధిక ఫీజులను నియంత్రించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం - బిజెపి నేతలు



**ఇబ్రహీంపట్నం జూలై 06 (వార్తా ప్రభ ప్రతినిధి):** –జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి శనివారం నాడు ఇబ్రహీంపట్నంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అయన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి ఆదర్శనీయమని, ఒకే దేశం ఒకే జెండా ఉండాలని,దేశం మొత్తం ఒకే రాజ్యాగం అమలులో ఉండాలని, భారతావని ఏర్పాటు చేయాలని,అభివృధి ఫలాలు దేశం లోని చిట్ట చివరి వ్యక్తి వరకు అందాలని, నెహ్రు గారి మంత్రి వర్గం లో ఉండి కూడా 370 ఆర్టికల్ ను వ్యతిరేకించి మంత్రి పధవికి రాజీ నామా చేసి జమ్మూ కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి తన ప్రాణాలను దేశం కోసం ధర్మం కోసం విడిచిపెట్టిన ఏకైక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మారాసు కృష్ణమోహన్,మహిళా మోర్చ కోస్తాంధ్ర జోన్ ఇన్చార్జి చిగురుపాటి లక్ష్మి, గొల్లపూడి మండల అధ్యక్షులు తుమ్మల శ్రీకుమార్,ప్రధానకార్యదర్శి తిరుపతినాయుడు, ఏపీ రంగారావు, రాజేంద్ర కుమార్,అక్బర్,మణికంత, వెంకటేశ్వరావు కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించిన -మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్,

**జవహర్ నగర్,జూలై,6:(వార్తా ప్రభ)** డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘసంస్కర్తగా మరియు కేంద్రమంత్రిగా,దేశ ఉపప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించిన బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు, బాబూ జగ్జీవన్ రామ్, వారి జీవితం అందరికీ ఆదర్శనీయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రారెడ్డి,



**కీసర/నాగారం,జులై,6:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.16 చండిశ్వరి నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనుల కొరకు మున్సిపల్ సాధారణ నిధులు రూ. 21.00 లక్షల రూపాయల తో చేపడుతున్న డ్రైనేజ్ పనులకు(16.70 లక్షలు) మరియు సి సి రోడ్డు పనులకు(4.30 లక్షలు) నిర్మాణానికి పనిని చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్,నాయకులు మోకు జగన్,మోహన్ రెడ్డి,కొమిరెల్లి సుధాకర్ రెడ్డి, మరియు కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

### తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో......

# గుండెపోటు కు గురైనప్పుడు కాపాడే సి.పి.ఆర్.విధానం పై శిక్షణా కార్యక్రమం



**శేరిలింగంపల్లి,జూలై 6 (వార్తాప్రభ):** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కాలనీ మెయిన్ పార్క్ నందు వాకర్స్ కు,మహిళ సంఘాల వారికి మరియు కాలనీ వాసులకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సిటిజన్ హాస్పిటల్,నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ఎం.శ్రీధర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్,ఎమర్జన్సీ సర్వీసెస్ వారు విచ్చేసి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము గుండె. ఇది శరీరంలో ఛాతి,ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి మరియు ఆహార అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు మరియు లింగ భేదంతో సంబంధం లేకుండా చాలా మందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం. గుండె లోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికల) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్ కు ఫోన్ చేయాలి. తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి. అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి. ఎప్పుడైతే హార్ట్ ఎటాక్ ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు సిపిఆర్ ప్రక్రియ చేయాలి. సిపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు. సిపిఆర్ నిర్వహించేటప్పుడు కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి. నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు. ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందే వరకు చేయవచ్చు. ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు. కావున దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం"అని తెలిపారు. గుండెపోటు లక్షణాలు,గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక,అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము,వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమ చేయి, ఎడమ దవడ మరియు కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే,గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంది అని తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలంటే మధుమేహం మరియు కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానం,మద్యపానము మరియు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి. నిత్య వ్యాయామం, నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి. ప్రతి రోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు,సీజనల్ ఫ్రూట్స్, నట్స్ మరియు డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు మరియు క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరు గంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు దశరధ రామయ్య, ప్రభాకర రావు,జగన్ యాదవ్,కాళేశ్వర్ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ధర్మసాగర్,బాలరాజు,కుమారి మరియు హస్పిటల్ ప్రతినిధి హరీష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబుకు ఏం.ఎల్. ఏ.ల వినతి

**శేరిలింగంపల్లి,జూలై 6 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శనివారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మరియు ఐ.టీ శాఖ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు,కే.పి వివేకానంద గౌడ్,సుధీర్ రెడ్డి,బండారు లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయాలని కోరారు , శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ,వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల ను పునరుద్ధరించాలని, ముంపు ప్రాంతాలను దృష్టి లో పెట్టుకొని ప్రథమ ప్రాధాన్యత గా పనులను చేపట్టాలని, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. పార్టీలకతీతంగా,వ్యక్తులకతీతంగా వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పనిచేస్తే ప్రజా సమస్యలు తగ్గి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి అని, డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయ లోపం వలన పనులు సరిగ్గా జరుగట్లేదు అని,అధికారుల సమన్వయ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,అన్ని విభాగాల అధికారులతో ఒక సమన్వయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ మంత్రి ని కోరడం జరిగినది. చెరువుల అభివృద్ధి,పార్కుల అభివృద్ధి,డ్రైనేజి,సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పన కై దృష్టి పెట్టాలని,అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన చెరువుల సుందరికరణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,నిధులు మంజూరు చేస్తానని,త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని, రాజకీయలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుంది అని,ప్రతి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి శ్రీధర్ బాబు తెలియచేసారు.



### సిటీ వైడ్ కమలహాసన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# భారతీయుడు2 చిత్రం.పోస్టర్ కు పాలాభిషేకం



**విజయవాడ పశ్చిమ జులై 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారీ చిత్రాల దర్శకుడు శంకర్ తెరకెక్కించిన భారతీయుడు 2 చిత్రం జూలై 12న థియేటర్స్ లోకి రానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం గాంధీనగర్ అలంకార్ థియేటర్ ఆవరణలో సిటీ వైడ్ కమలహాసన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయుడు 2 చిత్రం పోస్టర్ కు పాలాభిషేకం జరిగింది. ఈ సినిమాను ఉద్దేశించి సిటీ వైడ్ కమలహాసన్ ఫ్యాన్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేల్పుల ప్రశాంత్ మాట్లాడుతూ విశ్వ ప్రఖ్యాత నటుడు ఎవరైనా ఉన్నారంటే అది కమలహాసన్ అని, ఆయన నటించిన ఎన్నో చిత్రాలు నటనకు ఊపిరి పోసాయని వివరించారు. అతను ఏ సినిమా చేసిన ఒక ట్రెండ్ సెట్ గా, మైలురాయిగా నిలిచిపోయేదని అన్నారు. అతడు నటించిన చిత్రాల్లో శంకర్ దర్శకత్వంలో 1996 లో వచ్చిన భారతీయుడు చిత్రం విమర్శకుల సైతం ప్రశంసలు పొందిన చిత్రంగా పేరుగాంచిందని తెలిపారు. భారతీయుడు చిత్రం భారతదేశం గర్వించదగ్గ సినిమా అని తెలిపారు. ఇప్పుడు అదే కాంబినేషన్లో భారతీయుడు 2 చిత్రం రాబోతుందని, తమ అంచనాలకు మించి ఈ సినిమా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతీయుడు2 చిత్రం కూడా సందేశాత్మకంగా తీసిన చిత్రమని ప్రతి ఒక్కరు చూడవలసిన సినిమా అని ఆయన అభివర్ణించారు. కమల్ హాసన్ చేసిన సినిమాలు విడుదల అవుతున్నాయి అంటే తమ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంద ఉత్సవాలు రెట్టింపు అవుతాయని వెల్లడించారు. ఈ చిత్రంలో హీరో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఆడియన్స్ అంతా సేనాపతిగా కమల్ హాసన్ చేయబోయే విన్యాసాల కోసం ఎదురుచూస్తున్నారు. కార్యక్రమం చేసుకుంటామని అడిగిన వెంటనే అనుమతి ఇచ్చి సహకరించిన అలంకార్ ప్రసాద్ , జిల్లా సురేష్ మూవీస్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ భగవాన్ వీరికి సిటీ వైట్ కమలహాసన్ ఫ్యాన్స్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిటీ వైడ్ కమలహాసన్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు, వేల్పుల ప్రశాంత్, ఎల్ సింహాచలం (శివ ), ఉప్పలపాటి కిషోర్,ఎమ్ ఐశ్వర్య మరియు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జులై 6 (వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ బిజెపి నాయకులు ఏ గోపాల్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కే నరేష్ ,సురభి రవీందర్ రావు, ఎల్ నరేందర్ రెడ్డి,జిల్లా బిజెపి కార్యదర్శి సిహెచ్ స్రవంతి,పాల్గొని శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీహరి యాదవ్, రాష్ట్ర యువ మోర్చా నాయకులు ఏ సాయి కుమార్, డివిజన్ బిజెపి నాయకులు కే వేణు గారు డి రేణుక, డివిజన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,రాహుల్ తేజ, చంద్రశేఖర్, బుల్లెట్ శీను, వర్మ గారు అంజి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ పై కక్ష సాధింపు గా వ్యవహరిస్తుంది

◆ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆవేదన

**శేరిలింగంపల్లి,జూలై 6 (వార్తాప్రభ):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తూ నగరాభివృద్ధిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం ఎంతసేపు ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను చేర్చుకొని రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు కానీ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు అని అన్నారు. ప్రభుత్వం గుర్తించాల్సిందే ఏమిటంటే తెలంగాణకు హైదరాబాద్ గుండెకాయవంటిది. హైదరాబాద్ మహానగర అభివృద్దే రాష్ట్రాభివృద్ధిపై తప్పక ప్రభావం చూపుతుంది. కనీస మెజారిటీ సంఖ్య లేకుండానే మేయర్,డిప్యూటీ మేయర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం తప్పుడు సాంప్రదాయానికి తెరలేపింది. ఇకనైనా ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి అభివృద్ధిపై దృష్టి సాధించకుంటే రానున్న రోజుల్లో అన్ని వేదికలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత అని అన్నారు.





# అంజన చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,జూలై 6 (వార్తాప్రభ):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అంజనా చౌదరి ఆధ్వర్యంలో రెండు రోజుల సృజన జాతీయ నృత్యోత్సవాలు శిల్పారామం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కుమారి రమ్య తేజ కూచిపూడి నృత్యం,రవి కుమార్ బృందం లంబాడా నృత్యం,రిత్విక్ వెంకట్,కుమారి ఛార్మీల వెంకట్ సింహనందిని నృత్యం,డాక్టర్ మైథిలి అనూప్ మోహినియాట్టం నృత్యం,రాందాస్ బృందం పంజాబీ నృత్యం,శ్రీనివాసన్ యక్షగానం,డాక్టర్ సోతాబ్ది ఆచార్య గౌడీయ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కళాకారులందరికి అంజనా చౌదరి ఘనంగా సత్కరించారు.


## పేరు మార్పు

పరింకాయల హరి రామకృష్ణ s/o లక్ష్మీనారాయణ, 5-444,
కోటవానిపాలెం, నందమూరు, పెడన మండలం, కృష్ణాజిల్లా.
పరింకాయల హరి రామకృష్ణ అనే నన్ను అందరూ పరింకాయల రామకృష్ణ అని పిలుస్తారు. కాని నా అసలు పేరు పరింకాయల హరి రామకృష్ణ. అదే పేరు నా ఆధార్ కార్డులో కూడా నమోదయ్యింది. పరింకాయల హరి రామకృష్ణ అయినా పరింకాయల రామకృష్ణ అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను అందరూ పరింకాయల హరి రామకృష్ణగా పిలవాలని తెలియజేస్తున్నాను. ఇట్లు.,

పరింకాయల హరి రామకృష్ణ s/o లక్ష్మీనారాయణ 5-444,
కోటవానిపాలెం, నందమూరు, పెడన మండలం, కృష్ణాజిల్లా.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి



**నందవరం,జూలై 6 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా నందవరం మండలం నందవరం టౌన్ గ్రామపంచాయతీ ఆవరణలో నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందవరం మండల ఇంచార్జ్ చింపిరి చిన్న పోతప్ప మాట్లాడుతూ అభ్యున్నతిలోకి తీసుకొచ్చేందుకు పోరాడిన యోధుడు,జనం కోసం జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసి, 50 ఏళ్ల రాజకీయ జీవితం పోరాటానికి అంకితం చేసి,దేశంలోనే దళితుల్లో ఉప తొలి ప్రధానిగా పనిచేసి రాజకీయ జీవితంలో ఒక్క మచ్చ లేకుండా ఆయన ప్రత్యర్థులు పార్టీలతో శభాష్ అనిపించుకొని, 1986 సంవత్సరం జూలై 06 వ తేదీన తుది శ్వాస వదలడం జరిగిందన్నారు. నందవరం మండల అధ్యక్షులు శవాల.బుజ్జి బాబు మాదిగ మాట్లాడుతూ దళిత గిరిజనులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుడికన్ను అయితే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎడమ కన్ను, రాబోయే రోజుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను, ఆశయాలను జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందవరం మండల కన్వీనర్ శవాల. సత్యానందం, నందవరం మండలం నాయకులు శవాల. భాస్కర్, మాచాపురం గ్రామ అధ్యక్షులు సర్పోగు దేవ సాయం, చిన్న రాజు నందవరం గ్రామ నాయకులు శవాల దావీదు,వరం పోగు సురేష్, శవాల ఆదాము,గంధాలం వసంత్, గంధాలం తాయన్న, గంధాలం జయరాజ్, సాతర్ల పృథ్వీరాజ్, ఉసేని, సాతర్ల దుబ్బన్న మాచాపురం జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

● అంగన్వాడీలకు పిలుపునిచ్చిన ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ



**మచిలీపట్నం,జూలై 6 (వార్తాప్రభ) :** బాలలకు ఉద్దేశించిన చట్టాలను సక్రమంగా అమలు చేయాలని శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న బాలల హక్కుల చట్టాల గురించి అంగన్వాడీలకు శనివారం స్థానిక సాయిబాబా గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చట్టాల గురించి భారతీయ న్యాయ సంహిత చట్టములోని లైంగిక నేరాలకు గురించి వివరించారు. అలాగే బలవంతంగా వివాహాలు చేయడం గర్భస్రావాలు కలిగించడం లాంటి మొదలైన అంశాలపై మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా పలు అంశాలను ప్రస్తావించారు. మహిళ అక్రమ రవాణా కూడా అరికట్టాలని సువర్ణ పిలుపునిచ్చారు. ప్రధానంగా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం ఉందన్నారు. బాలల బిక్షాటన వీరిపై లైంగిక వేధింపులు కూడా అరికట్టాలని పిడి కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గ్లోరీ ఈవో విజయలక్ష్మి డిసిపిఓ మనీషా ఓఎస్ సి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అర్చిగ్మా ఐసిడిఎస్ ప్రాజెక్టులో సంఘ సేవకులు కిషోర్ ఓఎస్ సీ సిబ్బంది సుధారాణి కౌన్సిలర్ సునీత సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందిగామలో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డి ఈ



**పెడన,జూలై 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం నందిగామ గ్రామంలో సిసి రోడ్డునిర్మాణ పనులను డిఇ తోట లక్ష్మీనరసయ్య పరిశీలించారు. జిల్లా పరిషత్తు చైర్మన్ ఉప్పల హారిక రాము గ్రాంట్ నుంచి సుమారు నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులతో జిల్లా పరిషత్తు హైస్కూలుకు వెళ్లే దారిని సిసి రోడ్డుగా అభివృద్ధి పరిచారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాలని ఉపసర్పంచ్ లక్ష్మీ నాగేశ్వరరావును కోరారు. ఇలా ఉండగా నందిగామ దావోజీపాలెం గ్రామాలలో మరో 30 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణాలకు శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో ప్రతిపాదనలు తయారు చేసినట్లుగా ఏఈ లోయ హరిబాబు తెలిపారు. త్వరలోనే ఈ నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తామని ఉపసర్పంచ్ లక్ష్మీ నాగేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా జనసేన నాయకులు పిండి రాజా జన్మదిన వేడుకలు




**అమలాపురం,జూలై 6 (వార్తాప్రభ) :** అమలాపురం జనసేన నాయకులు, 6వ వార్డు కౌన్సిలర్ పిండి అమరావతి తనయుడు పిండి రాజా జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా ఇంటివద్ద ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వర రావు, బిజెపి జిల్లా కార్యదర్శి మోకా సుబ్బారావు, యల్లమిల్లి నాగ సుదా కొండ, జనసేన నాయకులు గండి స్వామి, ఆకుల బుజ్జి, చిక్కాల సతీష్, చిట్నీడి శ్రీను, కంకిపాటి వీరబాబు, నల్లా రాము, పిండి గణపయ్య, ముత్యాల మణెమ్మ, వంగా నాయుడు, కంకిపాటి సుబ్బయ్య, గోకర కొండ లక్ష్మణరావు, టిడిపి నాయకులు కొప్పుల బాబి మరియు 6,7 వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు



**ఎమ్మిగనూరు,జూలై 6 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరువైస్సార్సీపీ కార్యలయం లో మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక ఆదేశాల మేరకు స్వాతంత్ర్య సమరయోధుడు,దళితుల ఆశాజ్యోతి,మాజీ భారత ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు,పట్టణ అధికారి ప్రతినిధి సునిల్ కుమార్, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అబ్రార్,కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి, ఎంకే శివప్రసాద్, ఇన్చార్జిలు సోమేశ్, చంద్రశేఖర్,నాయకులు మహబూబ్ బేగ్, షేక్ చాంద్, ప్రభాకర్, కొండాపూర్ హుస్సేన్, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**నిజాంపేట్,జూలై 6 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శనివారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని కలిసి వారి కుమార్తె వివాహ వేడుకకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

# రేబీస్ వ్యాధి నివారణపై విస్తృత అవగాహన కల్పించాలి

● జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి







**కాకినాడ ,జూలై 6 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రపంచ జూనోసిస్ దినోత్సవము సందర్భంగా కాకినాడ వెటర్నరి పోలిక్లినిక్ ఆవరణలో నిర్వహించిన ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము,అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులలో అత్యంత ప్రమాదకరమైన వ్యాధి రేబీస్ వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధికి చికిత్స లేనందున నివారణ ఒక్కటే మార్గమని ఆయన తెలిపారు. రేబీస్ వ్యాధి పట్ల జంతు ప్రేమికులు, పెంపుడు కుక్కల యజమానులకు విస్తృత అవగాహన కల్పించేలా అధికారులకు కృషి చేయాలి అన్నారు. పెంపుడు కుక్కల యజమానులు అందరు తప్పనిసరిగా తమ కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. ఈ సందర్భంగా రేబీస్ వ్యాధిపై అవగాహన కల్పించే నిమిత్తం రూపొందించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎస్. సూర్య ప్రకాశ రావు మాట్లాడుతు కాకినాడ జిల్లాలో మొత్తం 32 వేల రేబీస్ వ్యాధి నిరోధర టీకాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని ఏరియా వెటర్నరి ఆసుపత్రులు, అన్ని వెటర్నరి డిస్పెన్సరీలలో వ్యాక్సిన్ అందు బాటులో ఉందన్నారు. పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కాకినాడ వెటర్నరి పోలిక్లినిక్ ఉపసంచాలకులు డా.కె. కృష్ణమూర్తి మాట్లాడుతు పశుపక్షాదుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధులను జూనాటిక్ వ్యాధులు అంటారన్నారు. లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త 1885 జూలై 6న రేబిస్ వ్యాధి నిరోధక టీకాను కనిపెట్టి, పిచ్చి కుక్క కాటుకు గురియైన 9 సంవత్సరాల బాలునికి టీకా ఇచ్చి సఫలీకృతం అయ్యారని ఆయన తెలిపారు. ఈ విజయానికి గుర్తుగా అప్పటి నుండి జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. ఈ సందర్భంగా 800 పెంపుడు కుక్కలకు ఏ.ఆర్.వి ఇవ్వడం జరిగిందని, స్కై ఇ స్ ఫార్మా కంపెనీ సహకారంతో కుక్కలకు పాములు ముందు, పేలు ముందు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో వెటర్నరి పోలిక్లీనిక్ సహాయ సంచాలకులు, డా.ఎ. వెంకట్రామయ్య, వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ లు కె.రాజేష్ బాబు, డా జి.రవిబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను దోచుకుంటున్న డీఎస్సీ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి...

● విద్యార్థి సంఘాలు నాయకులు



**ఎమ్మిగనూరు,జూలై 6 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు పట్టణంలోని డీఎస్సీ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘల నాయకులు స్థానిక తహసిల్దార్ శేషగిరి కి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆర్ ఎం కె ప్రగతి, భవ్యశ్రీ, కోచింగ్ సెంటర్ లో నిరుద్యోగులను దోచుకుంటూ ఉన్నాయని కనీసం మౌలిక వసతులు కల్పించకుండా ఎటువంటి గుర్తింపు లేకుండా వీటిని నిర్వహిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం పట్టి పట్టనట్లు ఉండటం శోచనీయమని ఈ కోచింగ్ సెంటర్ల లో పనిచేస్తున్నటువంటి వారు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం వారు విధులకు హాజరు కాకుండా అక్రమ అర్జనే ధ్యేయంగా 15 వేల రూపాయలు కడితేనే క్లాసుల్లోకి రండి లేకపోతే లేదని నిరుద్యోగులను ఫీజుల పేరుతో నిరంతరం వేధిస్తున్నారని తక్షణమే ఈ కోచింగ్ సెంటర్ల పై విజిలెన్స్, అధికారులు దాడులు నిర్వహించాలని వేరు ప్రభుత్వానికి కట్టవలసిన పన్ను కట్టకుండా ప్రభుత్వాలను తప్పుదోవ పట్టిస్తున్నారని తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య నాయకులు శేఖర్ నాయుడు , ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నాయకులు ఉదయ్, పి ఎస్ యు నాయకులు సురేష్, ఎస్ యు స్టూడెంట్ యూనియన్ నాయకులు సోమశేఖర్ వై ఎఫ్ నాయకులు రాజీవ్ ఎస్ ఐ నాయకులు వీరేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధుల అసంతృప్తి



**పెడన,జూలై 6 (వార్తాప్రభ) :** మునసల్ అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులతో శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన శనివారం నాడు స్థానిక మార్కెట్ యార్డులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ అధికారుల పనితీరును దుయ్యబట్టారు. ఇకపై అలా జరగటానికి వీల్లేదు అన్నారు. తాము పూర్తిగా సహకరిస్తామని అధికారులు నిజాయితీగా పనిచేయాలని సూచించారు. పట్టణాభివృద్ధి విషయంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రస్తుత చైర్ పర్సన్ చేతులు ఎత్తేసారని ఎద్దేవా చేసారు.గత శాసనసభ్యునితో పోలుస్తూ కృష్ణ ప్రసాద్ మీద వేణుగోపాలరావు ప్రశంసల వర్షం కురిపించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్( హన్ను )మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాగిత మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా మున్సిపల్ పాలన జరగాలని ఆదేశించారు. ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకురాలు మట్టా శివపావని మాజీ వైస్ చైర్మన్ పూలబాబు పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ నాయకులు బెజవాడ నాగరాజు పరసా జితేంద్ర కమ్మగంటి వెంకటేశ్వరరావు పరసా సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించిన నాయకులు



**నిజాంపేట్,జూలై 6 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి నగర్ లో మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, జలగం చంద్రయ్య, నిరుడు యాదగిరి, దశరథ్, మంజునాథ్, కుమార్ రెడ్డి,నాయకులు కురుమూర్తి, నర్సింగ్ రావు,బలరామ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ నల్సార్ విశ్వవిద్యాలయంలో శనివారం అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా రమణి నుండి క్యాపిటల్ ఫౌండేషన్ అవార్డు స్వీకరిస్తున్న నాగార్జునా విశ్వ విద్యాలయం కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ అధినేత , డీన్ ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్, చిత్రంలో తెలంగాణా జలవనరుల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు
–హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :

# విద్యార్థులకు ఉచితంగా స్టీల్ ప్లేట్లు పంపిణీ







**జి.కొండూరు,జూలై 6 (వార్తాప్రభ) :** శ్రీ సర్వదేవ పరంజ్యోతి మానవ సేవా సమితి, విజయవాడ వారి ఆధ్వర్యంలో సమితి సభ్యులు శనివారం జి.కొండూరు మండల పరిధి లోని వెలగలేరు చనమోలు పకీర్రాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 330 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ (భోజనం ప్లేట్లు) ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మ మాట్లాడుతూ సమితి సభ్యులు ఉన్నత సంకల్పంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ముదావ హమన్నారు.చిన్ననాటి నుంచే విద్యార్థు ల్లో నైతిక విలువలు నింపి,వారు జీవితం లో ఉన్నత విద్యావంతులుగా ఎదగడా నికి శ్రీఅమ్మాభగవాన్ అందించిన బోధన లను విద్యార్థులకు అందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. అమ్మాభగవాన్ బోధన తో కూడిన బోర్డును సమితి సభ్యులు స్కూల్లో ఏర్పాటు చేశారు.కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ లో ఘనంగా 'వన మహోత్సవం'






**మైలవరం,జూలై 6 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ స్కూల్ లో శనివారం వన మహోత్సవ కార్యక్రమా న్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఏ జి.యమ్ హరిష్ బసవరాజు, ఆర్.ఐ.మేక గురుప్రసాద్ మాట్లాడుతూ మొక్కలే మానవాళికి జీవనాధారమని, తల్లి పేరు మీద ప్రతి ఒకరు ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.వాటి సంరక్షణ బాధ్యత ను తీసుకోవాలని వన వాతావరణాన్ని క్లీన్ గా గ్రీన్ గా ఉంచుకోవాలంటే ప్రతి ఒకరు మొక్కల ను నాటి వాటిని పెంచాలని సూచించా రు.పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఎ.ఓ.దివ్య, ఇ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఆది లక్ష్మి, ఇ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనిషా, ఉపాధ్యాయులు కలసి విద్యార్థులతో మొక్కలు నాటించారు.

# నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్




**హైదరాబాద్,జూలై 6 (వార్తాప్రభ) :** ఉన్నత చదువులు చదవాలని కోరిక ఉంది... ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ , పిజి కోర్సులలో విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులో భరించి వారికి విద్యను బిఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి, మాజీ లైబ్రరీ చైర్మన్ , గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అందిస్తున్నారు.

# తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులుగా కొల్లి



**జి.కొండూరు,జూలై 6 (వార్తాప్రభ) :** తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా విద్యావేత్త, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,స్థానిక ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు నియామకమయ్యారు.తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు కొల్లి నాగేశ్వరరావు ను ఆ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నియమించింది. నియామక పత్రాన్ని జాతీయ కమిటీ చేతుల మీదుగా కొల్లి నాగేశ్వరరావు కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కొల్లి మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అప్పగించిన బాధ్యతలను మనసా వాచా కర్మణ చిత్తశుద్ధితో అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేసి సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా సంస్థ ని ప్రగతి పథంలో తీసుకు వెళ్లేందు కు పాటుపడతానని అన్నారు. తనను తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నియమించిన సంస్థ చైర్మన్ మరియు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ కి,జాతీయ అధ్యక్షులు డాక్టర్ రంగి శెట్టి రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావు లకు కొల్లి నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగ్జీవన్‌రామ్ ఆశయాలు యువతకు స్ఫూర్తి

● వర్ధంతి వేడుకల్లో జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడిన పలువురు నాయకులు



**గుడివాడ,జూలై 6 (వార్తాప్రభ) :** ఎస్సీ, ఎస్టీ, బి.సీ.ల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ ఎమ్మార్పీఎస్ నాయకులు విక్టర్ పాల్, కంచర్ల సుధాకర్‌లు అన్నారు. శనివారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకుని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ తొమ్మిది సార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవ్వటమే కాకుండా భారతదేశ ఉప ప్రధానిగా ఆయన ఎనలేని సేవలను అందించారన్నారు. ప్రతి ఒక్కరూ ఎదగాలనే ఉద్దేశ్యంతో ఎన్నో సంస్కరణలు చేపట్టిన మహా నాయకుడు అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల నాగబాబు, వేశపోగు సుందరయ్య, అత్తాటి సాల్మన్, పైడిముక్కల వంశీ, కొడమల గంగాధర్, ఇంటూరి గజేంద్ర (గజనీ) తదితరులు పాల్గొన్నారు.

**బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి : వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నేత వెంపటి సైమన్ :** జాతిని జాగృతం చేసే దిశగా బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషి స్మరించుకుంటూ, వెంపటి సైమన్ ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించాలంటే ఇప్పుడున్న దళిత సమాజం కార్యదక్షతపై పట్టు గ్రహించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థితికి వెళ్ళేందుకు అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్ళాలని సైమన్ సూచించారు. ఇప్పటికి కూడ భారతరత్న ఇవ్వక పోవటం శోచనీయం అన్నారు. భారతరత్న ఇవ్వాలని, అలాగే ఆయన జీవిత చరిత్ర చిన్నారులకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో ప్రవేశపెట్టాలని సైమన్ కోరారు.

# లబ్ధిదారులకు పింఛన్ పంపిణీలో గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను సరి చేస్తాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 6 (వార్తాప్రభ) :** అర్హత ఉన్న తమకు పెన్షన్ ఇవ్వడం లేదంటూ ఆయన స్వగృహం వద్ద ఎమ్మెల్యే రామును కలిసిన పలువురు బాధితులు.. 90% వైకల్యం ఉన్న తనకు పెన్షన్ ఇవ్వడం లేదంటూ తన సమస్యను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చిన గుడివాడ పదో వార్డుకు చెందిన వికలాంగురాలు ఏలూరి మాలతి. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. ఆన్లైన్ సమస్యల వల్ల వికలాంగ శాతం నమోదులో వత్యాసం ఉంటుందన్న అధికారులు. ఆన్లైన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అర్హులందరికీ పింఛన్ అందేలా కృషి చేస్తానని తనను కలిసిన వారికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము. గత ప్రభుత్వం సంక్షేమ పాలన అని చెప్పుకుంటూ.. వేలాదిమంది అర్హులను కుంటి సాకులతో పథకాలనుండి తొలగించారు. కేవలం వైసీపీ కార్యకర్తలన్న కారణంతో లక్షలాదిమంది అనర్హులకు.. ప్రభుత్వ పథకాలు పేరుతో కొట్లాది రూపాయలు దోచిపెట్టారు. వైకాపా నేతల దోపిడీకి ఫుల్ స్టాప్ పెట్టి.. పేద వర్గాలకు న్యాయం చేస్తాం. అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేయగా.. న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.

# నూజివీడు బిస్ సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

● నేటి సమాజంలో కుటుంబ విలువలు ప్రేమ ఆప్యాయతలు లోపించాయి: బండి శ్యామ్

● చదువులో తల్లిగా పేరు తెచ్చుకుంటున్న నూజివీడు.

● నూజివీడు నియోజకవర్గంలోనే ఉత్తమ పాఠశాలగా ఎదిగిన బిస్.







**నూజివీడు,జూలై 6 (వార్తాప్రభ) :** నూజివీడు బిస్ సి బి ఎస్ సి పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి పాఠశాల డైరెక్టర్ మెలోడీ బండి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బిస్ పాఠశాల కరస్పాండెంట్ బండి శ్యామ్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరిలోనూ ప్రేమ అనురాగం ఆప్యాయత తో కలిసి జీవించడం లోపించిందన్నారు. బిస్ పాఠశాలలో ఉమ్మడి కుటుంబ విలువలను తెలియజేసేందుకు అలనాటి తీపి గుర్తులను మరల గుర్తుకు తెచ్చుకునేందుకు పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా టీచర్స్ లావణ్య మల్లిక సెలీనా ల ఆధ్వర్యంలో ఎల్కేజీ యాక్టివిటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు కుమారి, శివకుమారి, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

**నూజివీడులో బిస్ పాఠశాల ప్రాధాన్యత:** నూజివీడు పేరు చెప్తే ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా చిన్న రసాలు, మామిడి కాయలు గుర్తుకువచ్చేవి. కాలక్రమంగా నూజివీడు చదువుల తల్లికి నిలయంగా మారింది. ఈ క్రమంలో 2007వ సంవత్సరంలో 48 మంది విద్యార్థులతో ప్రారంభమైన బిస్ పాఠశాల కాలక్రమంగా అభివృద్ధి చెందుతూ, నేడు వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే విద్యాలయంగా మార్పు చెందింది. ప్రస్తుతం నూజివీడు %జదీూజు% విభాగంలోని బిస్ పాఠశాలలో 1300 మంది విద్యార్థులతో నియోజకవర్గంలోనే అగ్రగామిగా వెలుగొందుతుంది. బిస్ పాఠశాల అభివృద్ధికి శ్యామ్, మెలోడి లు ప్రధాన భూమిక పోషించారు. వారి సారథ్యంలో బిస్ పాఠశాల నియోజకవర్గం లోని అత్యుత్తమ, నాణ్యమైన విద్యను అందించే పాఠశాలగా తయారైంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రణాళిక అబద్ధంగా వారిని విద్యావంతులుగా తయారు చేస్తూ, ధనాపేక్ష లేకుండా పాఠశాలను వారు నిర్వహించడం జరుగుతుంది. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. బిస్ పాఠశాల CBSE కోర్సు ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచింది. అత్యుత్తమ మార్కులు సాధించిన డాక్టర్ వరప్రసాద్ కుమారుడు జషన్ జష్మర్ అనే యూనివర్సిటీలో ఉచిత విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ పాఠశాలలో విద్యార్థులకు భిన్నమైన రీతిలో, సులభమైన పద్ధతిలో విద్యాభ్యాసం చేయించడంతో పాటు అన్ని పాఠ్యాంశాలలో వారికి అవగాహన కల్పించడమే ప్రధాన ధ్యేయంగా విద్యాబోధన ఉంటుంది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బిస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు చదువుతోపాటు మానసిక శారీరిక వికాసానికి, దృఢత్వానికి వ్యాయామం, క్రీడలు, కరాటే, కుంగ్ ఫూ వంటి వాటిల్లో ప్రావీణ్యం కల్పించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీషు మాధ్యమానికి ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో, నూజివీడు నియోజకవర్గంలో బిస్ పాఠశాల అతి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన అందించడం కొసమెరుపు. అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న మిస్ పాఠశాల భవిష్యత్తులో మరిన్ని కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే దిశగా అడుగులు వేస్తోంది. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన ఆధునిక ల్యాబ్ సౌకర్యం, క్రీడా ప్రాంగణం, అర్హత, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, యాజమాన్యం పాఠశాలను అభివృద్ధి చేయాలన్న పట్టుదల వలన బిస్ పాఠశాల నూజివీడు నియోజకవర్గంలోనే అత్యుత్తమ పాఠశాలగా పేరు సంపాదించింది. ఈ క్రమంలో త్వరలో మరిన్ని కోర్సులు ఈ పాఠశాలలో ప్రవేశపెట్టి కళాశాలగా అభివృద్ధి చేసేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తున్నారు. బిస్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో నూజివీడులో మెడికల్ కళాశాలను తీసుకొచ్చేందుకు యాజమాన్యం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారి ఆలోచనలు కార్యరూపం దాలిస్తే, నూజివీడులో మెడికల్ కళాశాల లేదన్న కొరత తీరుతుంది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# భార్యకు విడాకులు..త్రిషతో పెళ్లి ..హీరో విజయ్ సంచలనం..?




గత కొద్దిరోజులుగా తమిళ స్టార్ హీరో విజయ్, హీరోయిన్ త్రిషకు సంబంధించి అనేక కథనాలు వెలుగులోకి వస్తోన్న సంగతి తెలిసిందే. వీరిద్దరు రిలేషన్‌లో ఉన్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే దీనికి కారణం కూడా లేకపోలేదు. ఇటీవలే హీరో పుట్టిన రోజు జరిగింది. తమ అభిమాన హీరోకు పెద్ద ఎత్తున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు అభిమానులు. ఇండస్ట్రీకి చెందిన పలువురు సెలబ్రిటీలు సైతం హీరో విజయ్‌కు బర్త్ డే విషెష్ చెప్పడం జరిగింది. దీనిలో భాగంగానే హీరోయిన్ త్రిష కూడా విజయ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈక్రమంలోనే త్రిష ప్రత్యేకంగా తన సోషల్ మీడియా వేదికగా ఓ ప్రైవేట్ ఫోటో లీక్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఓ పాటను కూడా యాడ్ చేసి మరీ షేర్ చేయడంతో అది నెట్టింట వైరల్‌గా మారింది. దీంతో వీళ్లిద్దరు రిలేషన్‌లో ఉన్నారంటూ వార్తలొచ్చాయి. ఇదిలా ఉంటే తాజాగా హీరో విజయ్ తన భార్యకు విడాకులు ఇవ్వడానికి రెడీ అయ్యారనే వార్త తెర మీదకు వచ్చింది. త్రిష కారణంగా హీరో విజయ్ తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారనే రూమర్స్ వినిపిస్తున్నాయి. విజయ్ తన భార్యకు విడాకులిచ్చి త్రిషను వివాహం చేసుకోబోతున్నారంటూ అనేక కథనాలు కూడా వెలిశాయి. గతంలో విజయ్ ఎప్పుడూ తన భార్యతో కలిసి ఈవెంట్స్‌కు హాజరయ్యేవాడు. కానీ ఇప్పుడు ఏ పార్టీలో నైనా సరే సింగిల్‌గానే కనిపిస్తున్నాడు. దీంతో విజయ్ తన భార్యతో కలిసి ఉండటం లేదు. ప్రస్తుతం వీరిద్దరు విడి విడిగా ఉంటున్నారు. త్వరలో విడాకులు కూడా తీసుకోవడానికి రెడీ అయ్యారంటూ సోషల్ మీడియాలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. దీనిపై సింగర్ సుచిత్ర స్పందించారు.హీరో విజయ్ తన భార్యకు విడాకులు ఇచ్చి, హీరోయిన్ త్రిషను త్వరలోనే వివాహం చేసుకోవడానికి రెడీ అయ్యాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి రెడీ అవుతున్న సమయంలో విజయ్ వ్యక్తిగత జీవితం ఇలా వివాదాల్లో చిక్కుకోవడంపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# హీరో రాజ్ తరుణ్ కేసులో బిగ్ ట్విస్ట్



హీరో రాజ్ తరుణ్ వివాదం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది.లావణ్య అనే యువతి రాజ్ తరుణ్‌పై లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.లావణ్య అనే యువతి హీరో రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ రోడ్డెక్కడం ఇప్పుడు ఇం డస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా రాజ్ తరుణ్‌తో 11 ఏళ్ల నుంచి రిలేషన్ ఉన్నానని మధ్యలో ఓ హీరోయిన్ రావడంతో ఆమెతో ఎఫైర్ పెట్టుకుని వెళ్లిపోయాడని చెప్పుకొచ్చింది. ఆమె అక్కడితో ఆగకుండా తామిద్దరం గుడిలో పెళ్లి కూడా చేసుకున్నామని చెప్పి పెద్ద షాకిచ్చింది. రాజ్ తరుణ్ నా ప్రపంచం, నాకు కావాలి న్యాయం చేయాలంటూ నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే దీనిపై రాజ్ తరుణ్ ఫ్రెండ్స్ తనని కేసు వెనక్కి తీసుకోవాలంటూ బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. అలాగే తనను కొందరు ఇంతకు ముందు డ్రగ్స్ కేసులో కావాలనే ఇరికించారని కానీ రాజ్ తరుణ్ ఎలాంటి సాయం చేయలేదని తనను మోసం చేశాడని చెప్పుకొచ్చింది. లావణ్య చేసిన ఆరోపణలపై తాజాగా రాజ్ తరుణ్ స్పందించారు. నేను ఒకప్పుడు లావణ్యతో రిలేషన్‌తో ఉన్న మాట వాస్తవమేనని రాజ్ తరుణ్ చెప్పుకొచ్చాడు. అయితే 2016–17 తర్వాత ఆమెతో తనకు ఎటువంటి శారీరక సంబంధం లేదని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చారు. ఆమె వ్యక్తిత్వం మంచిది కాదనే దూరంగా ఉన్నానని, ఇండస్ట్రీలో ఉన్న నాకున్న పరువు పోతుందనే ఇన్నాళ్లు తాను సైలెంట్‌గా ఉన్నానని రాజ్ తరుణ్ తెలిపారు. ఇండస్ట్రీలో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని.. ఆమె ప్రతి విషయానికి బెదిరించేదని.. అందుకే లావణ్య నుంచి దూరంగా ఉంటున్నానని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చారు. అయితే పోలీసులు ఈ కేసుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజ్ తరుణ్‌పై ఫిర్యాదు చేసిన లావణ్యకే రివర్స్‌లో నార్సింగ్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలు వెంటనే సమర్పించాలని పోలీసులు ఆమెకు తెలిపారు. 91సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేశారు. అయితే లావణ్య కనిపించడం లేదనే సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఆమె ఎక్కడికో వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి "బాబు జగ్జీవన్‌రామ్"

● 'ప్రజా వేదిక' గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ● స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలు..



**గుడివాడ,జూలై 6 (వార్తాప్రభ) :** 'ప్రజా వేదిక' గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన టిడిపి, జనసేన పార్టీల నేతలు జోహార్ బాబు జగ్జీవన్ రామ్ అంటూ నినాదాలు చేస్తూ.. దేశ అభివృద్ధి, పేద వర్గాల ఉన్నతికి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్రమంత్రిగా, దేశ ఉపప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవ లు చిరస్మరణీయం అన్నారు. నేడు బాబూ జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాం.. అనేక రాజ్యాంగ పదవులకే వన్నెతెచ్చిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాల్లో టిడిపి నాయకులు మెరుగు మోజెస్, డేవిడ్, నరసింహారావు, మద్దాలి ఇస్సాక్, మజ్జాడి నాగరాజు, అడుసుమిల్లి శ్రీనివాస్, పొట్లూరి కృష్ణారావు, సయ్యద్ జబీన్, సిరిపురపు తులసీరాణి, దేవేంద్రుడు, గూడూరు సురేంద్ర, పమిడిముక్కల వంశీ, ఆర్వేపల్లి పాండు, కొడాలి రాజా, జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, కొడమల గంగాధర్, ఇంటూరి గజేంద్ర మరియు పెద్ద సంఖ్యలో టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు వర్ధంతి



**విజయవాడ,జూలై 6 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు కార్యాలయం. ..సెంట్రల్ ఆఫీస్ నందు .సంఘ సంస్కర్త,భారత ఉప ప్రధాని మాన్యశ్రీ లిశ్రీ బాబు జగజీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రేమ్, ఉపాధ్యక్షుడు కె. ఎస్. టి కుమార్, ఆర్గనైసింగ్ సెక్రెటరీ కట్టుపల్లి వేణు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఎస్సీ విభాగానికి చెందిన వారందరూ నివాళి అర్పించారు...

# కొడాలి నానికి మరో బిగ్ షాక్..



**కృష్ణా జిల్లా, జూలై 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నానికి (ఖీశీతీఎవతీ ఎఆఅఅరవతీ నెశీఖుశ్రీఅ ఖుఅఅ) వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ఒకట్రెండు కేసులు నమోదు కాగా.. తాజాగా నానిపై గుడివాడ–02 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తన తల్లి మరణానికి కారణమయ్యారంటూ గుడివాడ ఆటోనగర్ వాసి దుగ్గిరాల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ బేవరేజెస్ మాజీ ఎండి వాసుదేవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, గత కృష్ణా జిల్లా జేసీ ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలతా రెడ్డిలపై కేసు నమోదు అయ్యింది. ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కొడాలి నాని సహా మిగిలిన వారిపై 448, 427, 506 ఆర్ అండ్ డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

# సురక్షిత త్రాగు నీటి సరఫరా పై అవగాహన



**గుడివాడ,జూలై 6 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక మండల పరిషత్ ఆఫీస్ సమావేశం హాలులో గౌరవ ఎంపీడీవో శ్రీమతి కే.జ్యోతి గారి అధ్యక్షతన ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ రూపేష్ మరియు ఈఓ పి.ఆర్.డి.డి. వెంకటేశ్వరరావు గార్ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామాలలో సురక్షిత త్రాగు నీటి సరఫరా పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలను అరికట్టి, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ క్లోరినేషన్ చేసిన నీరునే మాత్రమే ప్రజలకు అందించాలని ఎంపీడీవో గారు సూచించడం జరిగింది.

# ఏరియా ఆసుపత్రిలో రొట్టెలు పంపిణీ



**గుడివాడ,జూలై 6 (వార్తాప్రభ) :** శనివారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో మల్లంపల్లి రామకృష్ణారావు గారి జయంతి సందర్భంగా వారి అన్నయ్య గారు మల్లంపల్లి వెంకట్రావు గారు గుడివాడ ఏరియా హాస్పిటల్లో బాలింతలకు, చిన్న పిల్లలు వార్డులో మరియు జనరల్ వార్డులో అందరికీ బెడ్ బిస్కెట్ ఫుడ్స్ అందరికీ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ ఇందిరా దేవి గారు, లైన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, జిల్లా నాయకులు వేణుబాబు, మహంకాళి వీర శేఖర్, పామర్తి కేశవరావు, వై విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188